

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 10 సంచిక : 247 ఆదివారం 24 మే 2026 పేజీలు 8 వెల : 05



# దేశ అభివృద్ధిలో యువతే కీలకం

- ప్రపంచ దేశాలన్నీ భారత్ అభివృద్ధి ప్రయాణంలో భాగం కావాలని కోరుకుంటున్నాయ్
- దేశవ్యాప్తంగా 47 కేంద్రాల్లో జరిగిన 19వ రోజ్‌గార్ మేళా
- వర్చువల్‌గా 51వేల మందికిపైగా ఉద్యోగ నియామక పత్రాలు పంపిణీ
- భారత్ యువత, టెక్నాలజీ ప్రగతిపై ప్రపంచ దేశాలకు ఆసక్తి పెరిగింది
- రైల్వేలు, బ్యాంకింగ్, రక్షణ, ఆరోగ్యం, విద్య తదితర కీలక రంగాల్లో వారు కొత్త బాధ్యతలు చేపట్టబోతున్నారు
- "ప్రపంచం మొత్తం భారత యువతను చూసి ఎంతో ఆశాభావంతో ఉంది



# త్వరలో మరో విద్యా సంవత్సరం

- "తల్లికి వందనం" డబ్బులు రావాలంటే ఇలా చేయండి!
- ఈ ఏడాది తల్లికి వందనం నిధుల జమకు కసరత్తు
- ముందుగా మేల్కొంటేనే పథకం వర్తింపు

**అమరావతి**

రాష్ట్రంలో విద్యా రంగంలో మార్పులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ రంగం పటిష్ఠతకు పలు అంశాలను అమ ల్లోకి తీసుకొచ్చింది. పేద, మధ్య తరగతి వర్గాల పిల్లలు ఉన్నత చదువులు చదవాలనే లక్ష్యంతో ఇంటింటా ఆనందం విరిసేలా కూటమి ప్రభుత్వం 'తల్లికి వందనం' పథకాన్ని ప్రవేశపెట్టింది. కుటుంబంలో ఉన్న పిల్లలందరినీ అర్హులుగా - మిగతా3లో

## ఆగస్టు 15లోపు రాష్ట్రవ్యాప్తంగా

# సంజీవని



- ఇంటినుంచే 74 రకాల వైద్య పరీక్షలు: సీఎం చంద్రబాబు
- అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా గొడ్డలి పార్టీ బుద్ధి మారట్లేదు
- సీవీఎన్ దగ్గర తోక తిప్పితే, ప్రజాహితం కోసం తోక కట్ చేస్తా
- 'సంజీవని' కార్యక్రమం వైఎస్సార్సీపీ తీరును తీవ్రంగా తప్పుబట్టిన సీఎం

**అమరావతి**

ప్రపంచస్థాయి వైద్య సేవలను ప్రజలకు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆగస్టు 15 లోపే రాష్ట్రవ్యాప్తంగా సంజీవని పథకం పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరికి ఒక ఏఐ డాక్టర్ ఉంటారని తెలిపారు. చిత్తూరు జిల్లా యాదమర్రి మండలం కంద్రిక గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 'సంజీవని' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన వైఎస్సార్సీపీ తీరును తీవ్రంగా తప్పుబట్టారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా గొడ్డలి పార్టీ బుద్ధి మారట్లేదన్నారు. "సమాజానికి గొడ్డలి పార్టీ హానికరం. గొడ్డలి పార్టీ నెవర్ అగైన్' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. - మిగతా3లో



## భవ్య పథకం కింద 50 పారిశ్రామిక పార్కులు

- దరఖాస్తు చేసుకునేందుకు రాష్ట్రాలకు 4 నెలల గడువు : కేంద్రం
- తొలిదశలోనే 50 పారిశ్రామిక పార్కులకు అనుమతులు
- వసతుల కల్పనకు ఎకరాకు రూ.1 కోటి
- ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మించే పార్కులకు ఎకరాకు రూ.50 లక్షలు
- వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్

## శాసనసభ విప్ పదవికి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ రాజీనామా



- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కలిసిన తర్వాత నిర్ణయం
- పోలవరం ఎమ్మెల్యే బాలరాజుకు పవన్ కళ్యాణ్ అక్షింతలు

## భవిష్యత్‌లో యుద్ధాలు కేవల సరిహద్దుకే పరిమితం కావు



- సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్
- భూభాగం, సముద్రం, గగనం, సైబర్, కాగ్నిటివ్ రంగాల్లో ఏకకాలంలో యుద్ధాలు
- కృత్రిమ మేధ, డ్రోన్లు, రోబోటిక్స్ భవిష్యత్ యుద్ధాల రూపురేఖలు మార్చుతున్నాయి
- వేగం, సాంకేతికతే విజయాన్ని నిర్ణయిస్తాయని స్పష్టం

# మున్సిపాలిటీల్లో 'ఆపరేషన్ క్లీన్ స్వీప్'



- 4 వారాలపాటు కార్యక్రమం నిర్వహణ
- పారిశుధ్య కార్మికులతో కలిసి రోడ్లు ఊడ్చిన మంత్రులు
- డివైడర్లకు పెయింటింగ్ వేసి, మొక్కలు నాటిన మంత్రి నారాయణ

**అమరావతి**

రాష్ట్రాన్ని పరిశుభ్రంగా, డంప్‌యార్డ్ రహితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో మున్సిపల్ వ్యవహారాల శాఖ నాలుగు వారాల ప్రత్యేక స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని అమలు చేస్తోందని మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి పి. నారాయణ తెలిపారు. విజయవాడ రైల్వేస్టేషన్ సమీపంలోని సాంబమూర్తి రోడ్డులో గల కూర్మయ్య బ్రిడ్జి వద్ద నిర్వహించిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ ప్రారంభ కార్యక్రమాన్ని మంత్రి పి. నారాయణ, స్థానిక శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కే. పట్టాభిరామ్, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్, - మిగతా3లో




## ప్రపంచ శ్రేయస్సు కోసం భారత్-అమెరికా కలిసి పనిచేస్తాయి

- నాలుగు రోజుల పర్యటన నిమిత్తం భారత్‌కు చేరుకున్న అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో- ప్రధాని మోదీతో రూబియో భేటీ
- చర్చలు, దౌత్యం ద్వారా శాంతియుత పరిష్కారానికి భారత్ నిరంతరం మద్దతు ఇస్తుందని

## ఏపీలో కొనసాగుతున్న

# ఎండ తీవ్రత

- కృష్ణా జిల్లాలో అత్యధికంగా 45.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
- రాష్ట్రంలో కొనసాగుతున్న ఎండల ప్రభావం
- 13 జిల్లాల్లోని 95 మండలాల్లో 42 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు
- ఆదివారం పలు ప్రాంతాల్లో 45 నుంచి 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం



**అమరావతి**

రాష్ట్రంలో ఎండల ప్రభావం కొనసాగుతోంది. రెండ్రోజుల క్రితంతో పోల్చి చూస్తే తీవ్రత తగ్గినప్పటికీ, ఇవాళ (శనివారం) కూడా పలు జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కృష్ణా జిల్లా కానుమోలులో అత్యధికంగా 45.8 డిగ్రీలు, అనకాపల్లి జిల్లా మాకవరపాలెంలో 45.5 డిగ్రీలు చొప్పున నమోదైంది. 13 జిల్లాలోని 95 మండలాల్లో 42 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రేపు (ఆదివారం) ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 45 నుంచి 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు. అలాగే రేపు మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 45-46 డిగ్రీల వరకు, మన్యం, అల్లూరి, పోలవరం, కాకినాడ, అనకాపల్లి, కోనసీమ, - మిగతా3లో

# త్వరలో మరో విద్యా సంవత్సరం

-మొదటిపేజీ తరువాయి

నిర్ధారించింది. ఇందులో భాగంగా బడికి వెళ్లే ప్రతి విద్యార్థికీ రూ.15,000 చొప్పున నగదు జమచేస్తోంది. ఇందులో రూ.2,000 పాఠశాల నిర్వహణ, రూ.13,000 ఆ విద్యార్థి తల్లి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేస్తున్న విషయం తెలిసిందే.

మరికొద్ది రోజుల్లో (జూన్‌లో) విద్యా సంవత్సరం ప్రారంభం కాబోతోంది. ఈ క్రమంలోనే తల్లికి వందనం నిధులు జమ చేసేందుకు సర్కార్? కసరత్తు చేస్తోంది. ఒకటి నుంచి ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాలకు నగదు జమ కావాలంటే ఆధార్ అనుసంధానం తప్పనిసరి. గత సంవత్సరం ఆధార్ అనుసంధానం కాకపోవడంతో పలు జిల్లాలో చాలా మంది తల్లికి వందనం పథకానికి దూరమయ్యారు. వీరంతా బ్యాంకులు, ఆధార్ కేంద్రాల చుట్టూ తిరగాల్సి వచ్చింది. లబ్ధిదారులు గతంలో పడిన ఇబ్బందులు పునరావృతం కాకుండా ముందస్తుగా బ్యాంకు అకౌంట్?తో ఆధార్ అనుసంధానం చేసుకోవాలని విద్యాశాఖ విజ్ఞప్తి చేస్తోంది.



గతేడాది నష్టపోయారిలా :

నంద్యాల జిల్లాలో గత సంవత్సరం అన్ని విద్యా సంస్థల పరిధిలో కలిపి 2,59,561 మందిని అర్హులుగా గుర్తించారు. వీరి కోసం రూ.308.90 కోట్లను సర్కార్? విడుదల చేసింది. బ్యాంక్ ఖాతాకు ఆధార్ అనుసంధానం కాకపోవడంతో 17,437 మంది లబ్ధి పొందలేకపోయారు.

కర్నూలు జిల్లాలో 4,19,295 మందిని అర్హులుగా గుర్తించారు. ఇందుకోసం రూ.531.94 కోట్లు మంజూరు చేశారు. అయితే బ్యాంక్ ఖాతాకు ఆధార్ అనుసంధానం కాకపోవడంతో 32,408 మంది విద్యార్థుల తల్లి ఖాతాలో నిధులు జమ కాలేదు.

కృష్ణా జిల్లాలోని 25 మండలాల్లో 1343 ప్రభుత్వ, 435 ప్రైవేట్ స్కూల్స్?, కాలేజీల్లో 2,36,384 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరిలో 1,89,195 మంది ఈ పథకానికి అర్హులుగా గుర్తించారు. కానీ 1,75,782 మంది విద్యార్థులకు సంబంధించి 1,25,965 తల్లుల ఖాతాల్లో రూ.224.29 కోట్లు జమయ్యాయి. బ్యాంక్ ఖాతాకు ఆధార్ అనుసంధానం కాకపోవడంతో మొత్తంగా 13,413 మందికి రూ.20.12 కోట్ల నిధులు అందుకోలేకపోయారు.

ఎన్టీఆర్ జిల్లాలోని 20 మండలాల్లో 913 ప్రభుత్వ, 1429 ప్రైవేట్ పాఠశాలలు, కాలేజీల్లో 3,33,937 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరిలో 2,60,004 మంది ఈ పథకానికి అర్హులుగా గుర్తించారు. కానీ కేవలం 2,36,984 మంది విద్యార్థులకు సంబంధించి 1,74,669 తల్లుల ఖాతాల్లో రూ.302.43 కోట్ల నిధులు జమయ్యాయి. తల్లుల బ్యాంకు ఖాతాలకు ఆధార్ అనుసంధానం కాకపోవడం, ఇతరత్రా కారణాల వల్ల 23,020 మంది పిల్లలు రూ.34.53 కోట్లు పొందలేకపోయారు.

బాపట్ల జిల్లాలో ఆధార్ అనుసంధానం కాక గతేడాది సుమారు 9 వేల మందికి నిధులు జమ కాలేదు.

**ఆధార్, బ్యాంక్ ఖాతా లింక్‌ను ఇలా సరిచూసుకోండి :**

ఈ పథకానికి అర్హులైన లబ్ధిదారులు సంబంధిత బ్యాంకుకు వెళ్లి పూర్తి వివరాలు తెలుసుకోవాలి. వెళ్లేముందు ఆధార్ కార్డు తీసుకుని వెళ్తే మంచిది.

బ్యాంకులో ఎన్‌పీసీఐ లింక్‌డ్ ఫారం లేదా ఆధార్ సీడింగ్ ఫారం తీసుకోవాలి. ఆధార్ సంఖ్య, బ్యాంకు అకౌంట్ వివరాలు, మొబైల్ నంబర్‌తో పాటు అవసరమైన సమాచారం నమోదు చేయాలి. దాన్ని బ్యాంకు సిబ్బందికి అందజేసి రసీదు పొందాలి. ఎన్‌పీసీఐ అనుసంధానమయ్యాక ఫోన్ నంబర్‌కి సంక్షిప్త సందేశం వస్తుంది.

మీ అకౌంట్ ఆధార్‌కు లింకు కాకుంటే ఆధార్ జిరాక్స్‌పై సంతకం చేసి సమర్పించాలి. ఎస్ఎంఎస్ ద్వారా నిర్ధారణ సందేశం వస్తోంది.

ఆన్‌లైన్‌లో 'యూఐడీఏఐ' అధికారిక ఆధార్ వెబ్‌సైట్లోకి వెళ్లి "మై ఆధార్ నుంచి ఆధార్ సర్వీసెస్" ఆప్షన్‌ను సెలక్ట్ చేసుకోవాలి. ఆధార్ లింక్ సర్వీసెస్ ఆప్షన్ తీసుకొంటే లాగిన్ వస్తుంది. అక్కడ 12 అంకెల ఆధార్ నంబర్, క్యాప్చర్ కోడ్ ఎంటర్? చేయాలి. వెంటనే రిజిస్టర్ మొబైల్ నంబర్‌కు ఓటీపీ వస్తుంది. దాన్ని సబ్మిట్ చేయాలి. ఇలాచేస్తే ఆధార్‌కు ఏ బ్యాంకు లింక్ ఉందన్న సమాచారం కనిపిస్తుంది. లింక్ లేకుంటే సంబంధిత బ్యాంకులో సంప్రదిస్తే అనుసంధానం చేస్తారు.

# ఏపీలో కాలుష్యరహితంగా గోదావరి పుష్కరాలు

రాష్ట్రంలో గోదావరి పుష్కరాలను కుంభమేళాను తలపించేలా నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వం సన్నద్ధం అవుతోంది. అందులో భాగంగా వచ్చే ఏడాది అత్యంత వైభవంగా నిర్వహించనున్న గోదావరి పుష్కరాలకు రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ వినూత్న ఏర్పాట్లు చేస్తోంది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్ కుంభమేళాలో అనుసరించిన విధానాన్ని ఇక్కడ అమలు చేయాలని నిర్ణయించారు.



తాజాగా గోదావరి పుష్కరాలను కాలుష్య రహితంగా నిర్వహించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. సోమవారం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటన సందర్భంగా నేడు(శనివారం) ఏర్పాట్లను మంత్రి పర్యవేక్షించారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ డి.నరసింహ కిషోర్, నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనాతో కలిసి ఆయన ఏర్పాట్లు పరిశీలించారు.

**గోదావరి పుష్కరాల నిర్వహణపై సమగ్ర సమీక్ష**

గోదావరి పరీవాహక ప్రాంతంలో కాలుష్య నిర్మూలన, పుష్కరాల నిర్వహణకు అవసరమైన చర్యలపై డిప్యూటీ సీఎం ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. రేపు(ఆదివారం) రాత్రి ఉపముఖ్యమంత్రి రాజమహేంద్రవరానికి చేరుకోనున్నారని, సోమవారం ఉదయం పుష్కర ఘాట్ నుంచి కోటిలింగాల రేవు వరకు బోటు ద్వారా వివిధ ఘాట్లను పరిశీలించనున్నట్లు మంత్రి తెలిపారు. అలాగే నల్లా ఛానల్‌ను కాలుష్య రహితంగా మార్చేందుకు తీసుకోవాల్సిన చర్యలను కూడా పరిశీలించను న్నారని చెప్పారు. అనంతరం రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ నేతృత్వంలో గోదావరి పుష్కరాల నిర్వహణపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.

"రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సోమవారం నాడు గోదావరి పరివాహక ప్రాంతంలో పర్యటిస్తారు. ఇక్కడ పుష్కరాలకు సంబంధించిన ఏర్పాట్లు, అలాగే కాలుష్య రహితంగా నిర్వహించడం ఎలాగే అనే అంశాలను పరిశీలిస్తారు. రేపు రాత్రి పవన్ కల్యాణ్ రాజమహేంద్రవరానికి చేరుకుంటారు. సోమవారం ఉదయం పుష్కర ఘాట్ నుంచి కోటిలింగాల రేవు వరకు బోటు ద్వారా వివిధ ఘాట్లను పరిశీలిస్తారు. అనంతరం జిల్లా కలెక్టర్ నేతృత్వంలో రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కార్యాలయంలో గోదావరి పుష్కరాల నిర్వహణపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహిస్తారు."

**10 కోట్ల మంది పుణ్యస్నానాలు**

గోదావరి పుష్కరాలు వచ్చే సంవత్సరం జూన్ 26వ తేదీ నుంచి జులై 7వ తేదీ వరకు జరగనుండగా, వీటిలో కీలక రోజుల్లో (పీక్ డేస్) సగటున కోటి మంది చొప్పున పుష్కర స్నానాలు చేస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. పుష్కరాలు మొదలయ్యే రోజు, చివరి రోజు, వారాంతాలైన శని, ఆదివారాలు, అమావాస్య రోజున సుమారు కోటి మంది చొప్పున భక్తులు వస్తారని అధికారులు భావిస్తున్నారు. ఆరు జిల్లాల పరిధిలో మొత్తంగా ఏర్పాటుచేసే ఘాట్లలో సుమారు 8 నుంచి 10 కోట్ల మంది పుణ్యస్నానాలు చేస్తారని అధికారులు లెక్కలు వేశారు. 2015వ సంవత్సరంలో జరిగిన పుష్కరాల్లో దాదాపు 4.86 కోట్ల మంది పుణ్యస్నానాలు చేశారు. అత్యధికంగా 2015వ సంవత్సరం జులై 18న 58.26 లక్షలు, 19వ తేదీన 56.23 లక్షల మంది భక్తులు వచ్చారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని అధికారులు ప్రత్యేక ఏర్పాట్ల కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

**కుంభమేళాపై అధ్యయనం :**

గత సంవత్సరం ప్రయాగ్‌రాజ్‌లో జనవరి 13వ తేదీ నుంచి ఫిబ్రవరి 26వ తేదీ వరకు మహా కుంభమేళా జరిగింది. ఈ మేళాలో ఎటువంటి ఏర్పాట్లు చేశారో పరిశీలించాలని కొద్దిరోజుల క్రితం సీఎం చంద్రబాబు ఇక్కడి అధికారులను ఆదేశించారు. దీంతో మహాకుంభమేళాలో చేసిన ఏర్పాట్లపై అధికారులు కూడా అధ్యయనం చేశారు.

ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహా కుంభమేళాలో మొత్తం 66.3 కోట్ల మంది భక్తులు వచ్చారు. కీలక రోజుల్లో సగటున 5 కోట్ల మంది చొప్పున కుంభమేళాకి వచ్చారు.

సుమారు 4 వేల హెక్టార్లలో తాత్కాలిక టౌన్‌షిప్‌లు రూపొందించారు.

1.5 లక్షల టెంట్లు, అంతే సంఖ్యలో మరుగుదొడ్లు కూడా ఏర్పాటు చేశారు.

నది మీదుగా భక్తులు నడిచి వెళ్లేందుకు 30 పాంటూన్ వంతెనలు నిర్మించారు.

కొత్తగా రెండు విమానాశ్రయ టెర్మినల్స్ కూడా అందుబాటులోకి తెచ్చారు. 14 వంతెనలను (ఫ్లైఓవర్లు) నిర్మించారు. 67 వేల ఎల్ఈడీ లైట్లు, 11 కొత్త ఆసుపత్రులను ఏర్పాటు చేశారు. ఈ మేళాకి 17 ప్రధాన రోడ్లను తీర్చిదిద్దారు.

మొత్తంగా సుమారు రూ.7,109 కోట్ల మేర నిధులు మహాకుంభమేళాకి వెచ్చించారు.

కుంభమేళాలో జరిగిన తొక్కిసలాట, తాత్కాలిక టెంట్లలో జరిగిన అగ్నిప్రమాదాలు వంటివాటిపై కూడా అధికారులు అధ్యయనం చేశారు.

వీటన్నింటినీ దృష్టిలోపెట్టుకొని, గోదావరి పుష్కరాలకు ఎటువంటి ఏర్పాట్లు చేస్తే, భక్తులకు మెరుగైన సేవలు అందించవచ్చునేది అధికారులు పరిశీలిస్తున్నారు.

## వచ్చే 3 గంటల్లో బలమైన ఈదురుగాలులతో వర్షాలు

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో గాని వాన బీభత్సం సృష్టించే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. వచ్చే మూడు గంటల్లో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. అల్లూరి, అనకాపల్లి, కాకినాడ, విజయనగరం జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. వర్షం పడినప్పుడు చెట్లు, స్తంభాలు, హోర్డింగ్‌ల కింద నిలబడవద్దని సూచింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది. మరోవైపు ఎల్‌నినో ప్రభావంతో వాతావరణంలో మార్పులు జరుగుతున్నాయి. రాష్ట్రమంతా భానుడి భగభగలకు మండిపోతుంటే మరికొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలో గాలివాన బీభత్సం సృష్టించింది. ఉదయం నుంచి తీవ్రమైన వడగాలులతో జనం అల్లాడిపోగా, సాయంత్రానికి ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. దాదాపు అరగంట పాటు ఎడతెరిపి లేకుండా ఈదురుగాలులతో కూడిన భారీవర్షం కురిసింది. పలు గ్రామాలలో ఈదురుగాలుకు భారీ చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. కొన్నిచోట్ల ఇళ్లు దెబ్బతిన్నాయి. ముకుందరాజుపేటలో ఇంటిపైకప్పు రేకులు పడి ఇద్దరు మహిళలు గాయపడ్డారు. మామిడి, అరటి వంటి ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందంటూ రైతులు వాపోతున్నారు. అదేవిధంగా సత్యవరంలో కొబ్బరిచెట్టు కూలి ఇద్దరు తమలపాకు సేకరణ కూలీలు మృతి చెందారు.

**కొన్ని ప్రాంతాల్లో చెట్లు కూలి రోడ్డుకు అడ్డంగా**

శుక్రవారం అనంతపురం నగరంలో తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి కొన్ని ప్రాంతాల్లో భారీ వృక్షాలు నేలకొరిగాయి. ఉరుములు మెరుపులతో కూడిన వర్షం దాదాపు గంట పాటు కురవడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో మురుగు రోడ్డుపైకి చేరి వాహన రాకపోకలు స్తంభించాయి. విద్యుత్ అంతరాయం ఏర్పడటంతో విద్యుత్ అధికారులు ఉదయాన్నే ఆయా ప్రాంతాలకు చేరుకొని మరమ్మతులు చేపట్టారు. నగరపాలక సంస్థ అధికారులు కూలిన చెట్లను తొలగించే ప్రయత్నం చేస్తున్నారు. తీవ్ర ఎండలతో ఉక్కిరి బిక్కిరి అయిన ప్రజలకు రాత్రి కురిసిన వర్షం కాస్త ఉపశమనాన్ని కలిగించింది. అయితే ఎక్కడా ప్రాణ నష్టం జరగలేదు. కొన్ని ప్రాంతాల్లో చెట్లు కూలి రోడ్డుకు అడ్డంగా ఏర్పడ్డాయి. కడప జిల్లా పులివెందుల మండలంలో కురిసిన అకాల వర్షం రైతులకు తీరని నష్టం కలిగించింది. వందల ఎకరాల్లోని అరటి తోట నేలవాలింది. చేతికి వచ్చిన పంట రాకాసి గాలులకు నేలమట్టం కావడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లక్షలు పెట్టుబడి పెట్టి నష్టపోయిన తమకు ప్రభుత్వం ఆదుకోవాలని అన్నదాతులు కోరుతున్నారు. ఉమ్మడి విజయనగరం జిల్లాలో భారీ ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన ఓ మోస్తరు వర్షం పడింది.

## ఆగస్టు 15లోపు రాష్ట్రవ్యాప్తంగా సంజీవని

-మొదటిపేజీ తరువాయి

రప్పారప్పా రంకెలు, జంతు రక్తంతో కటౌట్లకు అభిషేకాలా? సీబీఎన్ దగ్గర తోక జాడిస్తే, ప్రజాహితం కోసం తోక కట్ చేస్తానని హెచ్చరించారు. గొడ్డలి పార్టీ పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి, ప్రజాస్వామ్యంలో ఆ పార్టీకి చోటు లేదని సీఎం అన్నారు.

**కోడి కత్తి, గులకరాయి నాటకాలు గుర్తున్నాయి కదా?**

"అభివృద్ధి సంక్షేమంతోపాటు ప్రజల ప్రాణాలు, ఆస్తులకు రక్షణ ఇవ్వాలి. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి రోజుకొక నాటకమాడుతున్నారు. అసత్య ప్రచారాలతో రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారు. కోడి కత్తి, గులకరాయి నాటకాలు గుర్తున్నాయి కదా? దళిత యువకుడు సుబ్రమణ్యాన్ని హత్య చేసి డోర్ డెలివరీ చేసిన వారికి సన్మానాలా? కుటుంబ బంధాలపై గొడ్డలి వేటు, తల్లి, చెల్లికి ఆస్తులివ్వకుండా వేధించారు. తల్లి, చెల్లికి న్యాయం చేయలేని వారు ప్రజలను ఏం చూస్తారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలు స్వేచ్ఛగా బతుకుతున్నారు. నేను ప్రజల సేవకుణ్ణి, పెత్తందారు కాదు. నిరంతరం పనిచేసి పేదల రుణం తీర్చుకుంటా. ప్రజల ఆస్తులు, ప్రాణాలకు రక్షణ కల్పించింది ఎన్డీయే కూటమి. 2047 నాటికి స్వర్ణాంధ్రప్రదేశ్ తెలుగుజాతి ప్రపంచంలోనే నెంబర్‌వన్‌గా ఎదుగుతుంది" అని సీఎం చంద్రబాబు అన్నారు. "ప్రజల సంక్షేమంతోపాటు ఆరోగ్యం కూడా చాలా ముఖ్యం. హోదా, కార్లు, డబ్బు ఎన్ని ఉన్నా, అన్నింటికి మించింది ఆరోగ్యం. సంజీవని పథకం కింద ఇంటినుంచే 74 రకాల వైద్య పరీక్షలు. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరికి ఒక ఏఐ డాక్టర్ ఉంటారు. ఏదైనా జబ్బు చేస్తే, ఏఐ డాక్టర్‌ను సంప్రదించి ఇంటి నుంచే చికిత్స. ప్రపంచస్థాయి వైద్య సేవలను ప్రజలకు అందించడమే మా లక్ష్యం. ఎన్టీఆర్ ఆరోగ్య పథకం కింద రూ.25 లక్షల వరకు ఉచితవైద్యం. ప్రజల గురించి తప్ప, నాకు మరో ఆలోచన లేదు. ప్రకృతి బాగుంటేనే మనం బాగుంటాం, ప్రకృతిని కాపాడుకోవాలి. రాయలసీమలో ప్రతి జిల్లాకు సాగునీరు ఇచ్చాం. హంద్రీనీవా నీరును చిత్తూరు జిల్లా వరకు తీసుకెళ్లాం. శ్రీశైలం జలాశయం నీటిని వెంకన్న సన్నిధి వరకు తీసుకెళ్లాం. 32 ప్రాజెక్టులను ఏరోజు ప్రారంభిస్తామో ముందే తేదీలు చెప్పాం. ఈ ఏడాది ఎల్‌నినో వల్ల వర్షాలు తక్కువగా పడతాయంటున్నారు. వర్షపు నీటిని ఒడిసిపట్టుకుని జాగ్రత్తగా వినియోగించుకోవాలి. పుట్టపర్తికి జెట్ విమానాలు తయారయ్యే పరిశ్రమలు తీసుకొచ్చాం. విశాఖకు గూగుల్ డేటా సెంటర్ వచ్చింది. రాయలసీమలో త్వరలోనే బంగారుగని ప్రారంభం కానుంది. దేశంలోనే అత్యధిక బంగారం ఉత్పత్తి కర్నూలులో జరగనుంది"

## ఏపీలో కొనసాగుతున్న ఎండ తీవ్రత

-మొదటిపేజీ తరువాయి

తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 42–44 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు.

**ఒక్కరోజే 21 మంది మృతి**

వడదెబ్బ ప్రభావంతో నిన్న(శుక్రవారం) ఒక్కరోజే రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో 21 మంది మరణించారు. విజయవాడలోనే 10 మంది మృతి చెందారు. వడదెబ్బ వల్లే వీరిలో చాలామంది చనిపోయి ఉంటారని భావిస్తున్నారు. వీరిలో రెండు మృతదేహాలు సాధారణ పౌరులవి కావడంతో వాటిని గుర్తించారు. మిగతా ఎనిమిది మంది గుర్తు తెలియని యాచకులని తెలిసింది. గత రెండు రోజుల నుంచి రాష్ట్రం అగ్ని గుండంలా మారింది. అయితే నిన్న(శుక్రవారం) మాత్రం కాసింత ఊరట కలిగించింది. ఒక్కసారిగా నాలుగు డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రత తగ్గింది. అయినప్పటికీ ఉక్కపోతతో మాత్రం ప్రజలు ఇబ్బందులు పడ్డారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకులోనైతే దాదాపు 44.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఇక అనకాపల్లి జిల్లా దేవరాపల్లి, ఎన్టీఆర్ జిల్లా తొర్రగుడిపాడులో 44.7 డిగ్రీలుగా నమోదైంది. 15 జిల్లాల పరిధిలోని 67 మండలాల్లోని 42 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఎండల తీవ్రతను చూస్తే బుధవారం వరకు ఉండొచ్చని విపత్తుల నిర్వహణ సంస్థ ఈ సందర్భంగా వెల్లడించింది.

**వాతావరణంలో అనూహ్యమైన మార్పులు**

ప్రధానంగా అధిక ఉష్ణోగ్రతల కారణంగా వాతావరణంలో పలు మార్పులు వచ్చి అకాల వర్షాలు కురిస్తే దాని ప్రభావం కొద్ది సమయమే ఉంటుంది. మళ్లీ ఎండ తీవ్రత పెరిగినట్లయితే తేమగాలి వాతావరణంలో మిళితమై ఉక్కపోత ఎక్కువగా ఉంటుంది. అదే విధంగా ఎల్?నినో ప్రభావం మూలంగా ఈ సంవత్సరం వర్షాలు తక్కువగానే ఉండే పరిస్థితులుండటం గమనార్హం.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్యన అత్యవసరమైతేనే గానీ బయటకు వెళ్లకపోవడం ఉత్తమం. ఎండదెబ్బ తగిలినా నిస్సత్తువ అనిపించినా కొన్ని రోజుల తర్వాత దాని ప్రభావం శ్వాసకోశ, మూత్రపిండాల సమస్యతో బయటపడే అవకాశాలున్నాయని నిపుణులంటున్నారు. ప్రతి ఒక్కరు ఈ అధిక ఉష్ణోగ్రతల వేళ తగిన జాగ్రత్తలు పాటించాల్సి ఉందని సూచిస్తున్నారు.

## శాసనసభ విప్ పదవికి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ రాజీనామా

**అమరావతి** : రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ శాసనసభ విప్ పదవికి శనివారం రాజీనామా చేశారు. సచివాలయంలో డిప్యూటీ సీఎం పవర్ కల్యాణ్‌ను కలిసి ఈమేరకు రాజీనామా పత్రాన్ని అందజేశారు. తనపై వచ్చిన ఆరోపణలు, నెలకొన్న వివాదాలపై వివరణ ఇచ్చినట్లు పార్టీ వర్గాల ద్వారా సమాచారం అందింది. అదేవిధంగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సైతం పవన్ కల్యాణ్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన వ్యవహార శైలిపై పార్టీ అధినేత దృష్టికి వచ్చిన విషయాలపై ఎమ్మెల్యేను వివరణ కోరారు. అదేవిధంగా నియోజకవర్గానికి ఇచ్చిన రూ.147 కోట్ల పనులను సకాలంలో ఎందుకు పూర్తి చేయలేదని పవన్ కళ్యాణ్ ప్రశ్నించినట్లు సమాచారం.

## మున్సిపాలిటీల్లో 'ఆపరేషన్ క్లీన్ స్వీప్'

-మొదటిపేజీ తరువాయి



ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, విజయవాడ నగర పాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ జి.లక్ష్మీశ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ బి. అనిల్ కుమార్ రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, ఆపరేషన్ క్లీన్ స్వీప్ బ్రాండ్ అంబాసిడర్ డాక్టర్ జి.సమరం లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ మాట్లాడుతూ.. ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించేందుకు ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మొదటి వారంలో రోడ్లు, పబ్లిక్ ప్రదేశాల శుభ్రత చేపడతారన్నారు. రెండో వారంలో ప్రజల భాగస్వామ్యంతో కాలువల క్లీనింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తారు. మూడో వారంలో ఇళ్ళు, కమర్షియల్ సంస్థల వద్ద చెత్త వర్గీకరణ (సెగ్రిగేషన్)పై అవగాహన కల్పిస్తారు. నాలుగో వారంలో పబ్లిక్ టాయిలెట్స్ శుభ్రత కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రభుత్వంతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2024 అక్టోబర్ 2 న మచిలీపట్నంలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ప్రతి మూడో శనివారం ఒక జిల్లాను సందర్శిస్తూ ముఖ్యమంత్రి స్వయంగా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో స్వచ్ఛాంధ్ర ఉద్యమాన్ని ప్రజల భాగస్వామ్యంతో విస్తతంగా అమలు చేస్తూ, ఆంధ్రప్రదేశ్‌ను పరిశుభ్రతలో దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కషి చేస్తోందని తెలిపారు. స్వర్ణాంధ్ర సాధనలో స్వచ్ఛాంధ్ర కీలక పాత్ర పోషిస్తుందని మున్సిపల్ వ్యవహారాల శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ మాట్లాడుతూ..విజయవాడలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, నగర పరిశుభ్రత కేవలం పారిశుధ్య కార్మికుల బాధ్యత మాత్రమే కాదని, ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. స్వచ్ఛాంధ్ర సాధనలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపు నిచ్చారు. వ్యాపారులు, విద్యా సంస్థలు, స్వయం సహాయక సంఘాలు, ఎన్జీవోలు, యువతతో పాటు సమాజంలోని ప్రతి వర్గం పరిశుభ్రత కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు.

# స్వచ్ఛ పులివెందుల కోసం ముందడుగు..

- పరిశుభ్రమైన పట్టణం ప్రతి ఒక్కరి బాధ్యత.
- పులివెందులలో "ఆపరేషన్ క్లీన్ స్వీప్"కు శ్రీకారం చుట్టిన బీటెక్ రవి





**పులివెందుల కదిలించే వార్త మే 23**

పులివెందుల మున్సిపాలిటీలో నిర్వహించిన "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమాన్ని బీటెక్ రవి ఘనంగా ప్రారంభించారు. పులివెందుల మున్సిపాలిటీని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో ఆయన స్వయంగా పారిశుధ్య కార్మికులతో కలిసి రోడ్లపై చెత్తను తొలగిస్తూ స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నారు. చేతిలో చీపురుతో ప్రజలకు ఆదర్శంగా నిలుస్తూ, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ "పరిశుభ్రమైన పట్టణం ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచడంతో పాటు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మున్సిపల్ సిబ్బందికి సహకరించాలి" అని అన్నారు. పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్యం కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజాప్రతినిధులు, పారిశుధ్య కార్మికులు, యువత మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమం ద్వారా ప్రజల్లో స్వచ్ఛతపై మరింత చైతన్యం తీసుకురావాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు డ్వాక్రా మహిళలు ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రకృతి వైపరీత్యంతో నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం

- ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుంది
- రైతులు ఆందోళన చెందొద్దు
- రైతుల పక్షాన నిలబడి న్యాయం జరిగేలా చూస్తాం
- పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి





**లింగాల కదిలించే వార్త మే 23**

లింగాల మండలంలోని మురారి చింతల, తాతిరెడ్డి పల్లె, కోమన్నుతల గ్రామాల్లో మొన్న రాత్రి కురిసిన భారీ వర్షాలు, ఈదురుగాలులకు దెబ్బతిన్న అరటి తోటలను పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి పరిశీలించారు. లి సంబంధిత వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులతో కలిసి గ్రామాల్లో పర్యటించిన ఆయన, నేలకొరిగిన అరటి చెట్లు, పూర్తిగా దెబ్బతిన్న తోటలను స్వయంగా పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్న బీటెక్ రవి, ప్రకృతి వైపరీత్యంతో తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పంట నష్టంపై అధికారులు వెంటనే సమగ్ర నివేదిక సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించాలని సూచించిన ఆయన, నష్టపోయిన రైతులకు త్వరితగతిన పరిహారం అందేలా కృషి చేస్తామని చెప్పారు. అరటి తోటలు పూర్తిగా నేలమట్టం కావడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేయగా, వారికి ధైర్యం చెబుతూ ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లింగాల మండల టీడీపీ ఇంచార్జ్ దేవిరెడ్డి సంజీవ రెడ్డి, లింగాల మండల టీడీపీ అధ్యక్షుడు విశ్వనాథ రెడ్డి, పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ , పుష్పగిరి స్కూల్ కరస్పాండెంట్ ఓబుల్ రెడ్డి, సురేంద్ర రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా దివంగత వైయస్ రాజారెడ్డి 28వ వర్ధంతి



**వేముల కదిలించే వార్త మే 23:**

వేముల స్థానిక వైఎస్సార్సీపీ ఆఫీసు ప్రాంగణంలో దివంగత వైయస్ రాజారెడ్డి 28వ వర్ధంతి ఘనంగా నిర్వహించి మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివారెడ్డి, జడ్పీటీసీకోకటం వెంకటబయపురెడ్డి, మాజీ పిసిబి డైరెక్టర్ మరక శివకృష్ణారెడ్డి, ఎంపీపీ చాల్ల వెంకటనారాయణ నివాళులర్పించారు. ఈ సందర్భంగానాగేళ్ల సాంబశివారెడ్డి మాట్లాడుతూ పులివెందుల చరిత్రలో పెద్దాయనది ఒక ప్రత్యేకత తమ కుటుంబాన్ని నమ్ముకున్న వారికి అండగా నిలుస్తూ. కరువు లాంటి విపత్కర పరిస్థితుల్లోనూ ఆదుకున్న నాయకుడు దివంగత వైయస్ రాజారెడ్డి. అప్పట్లో రాష్ట్ర రాజకీయాల్లో దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి బిజీగా ఉన్న పులివెందులలో అంతా తానై నడిపించేవారు. వైయస్ రాజారెడ్డి 1925లో వెంకటరెడ్డి మంగమ్మ దంపతులకు జన్మించారు. ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ అందరిని ఏకతాటిపై నడిపించిన దివంగత వైయస్ రాజారెడ్డి కి పులివెందుల పెద్దాయనగా పేరు వచ్చింది.. అంతేకాకుండా పులివెందుల అభివృద్ధికి సంబంధించి గ్రామ సర్పంచ్ గా ఎనలేని సేవలు అందించారు. క్రమశిక్షణ గల కార్యకర్తలను తీర్చిదిద్దడం లోను కుమారులు,కుమార్తెలు ఉన్న స్థానంలో నిలవడం లోను కుటుంబ పెద్దగా పెద్దాయన పాత్ర ఎనలేనిది ఉన్న స్థానంలో నిలవడంలోనూ కుటుంబ పెద్దగా పెద్దాయన పాత్ర ఎనలేనిది. అనంతరంజడ్పీటీసీ కోకటం వెంకటబయపురెడ్డి మాట్లాడుతూ దివంగత వైయస్ రాజారెడ్డి పులివెందుల పేదల ప్రజల అభివృద్ధికి కృషి చేస్తూనే పులివెందులలో పేద విద్యార్థుల కోసం డిగ్రీ కళాశాల పాల్ టెక్నికల్ కళాశాలలు నెలకొల్పారు. వైయస్ రాజారెడ్డి, వైఎస్సార్ లు చూపిన బాటలోనే వైఎస్ జగన్మోహన్ రెడ్డి,వైఎస్ అవినాష్ రెడ్డి,ఇతర కుటుంబ సభ్యులు నడుస్తున్నారని చెప్పవచ్చు. ఏది ఏమైనా పులివెందుల ప్రాంత ప్రజలు ఈనాటికి పెద్దాయనను మర్చి పోలేకపోతున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ నారు బోయిన రాధాకృష్ణయ్య, చందా మల్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచులు రాఘవరెడ్డి నాగప్ప, నాయకులు గండి నాగభూషణం, ఎద్దుల భాస్కర్ రెడ్డి, యర్రగొర్ల చలపతి, ఆంజనేయులు చలమారెడ్డి, రామసుబ్బారెడ్డి,చందా శివారెడ్డి, రాఘవరెడ్డి, రమేష్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, మున్నీరు, సోషల్ మీడియా సాహిల్, పులివెందుల వైఎస్ఆర్సిపి దివ్యాంగుల అధ్యక్షుడు చాగలేటి భాస్కర్, పిబివి భాస్కర్ రెడ్డి, భాస్కర్, మండల పార్టీ ఉపాధ్యక్షులు నారు బోయిన గంగాధర్ యాదవ్, శివ శంకర్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ మండి మాఫీ రా, మాజీ వైస్ సర్పంచ్ జెర్మియా, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు- వాహన చోదకులకు రోడ్ భద్రత పై అవగాహన కార్యక్రమం

- ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి.ప్రసాదరావు






**పులివెందుల కదిలించే వార్త మే 23** కడపజిల్లా యస్.పి షెల్కే నచికేత్ విశ్వనాధ్ ఆదేశాలు మేరకు , పులివెందుల డి.యస్.పి దీ.మురళి ఉత్తర్వులు మేరకు,శనివారం ట్రాఫిక్ సి.ఐ. జి ప్రసాదరావు ఆటో డ్రైవర్లకు, వాహన చొదకులకు, వాహన యజమానులకు రోడ్ భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ సందర్భముగా ట్రాఫిక్ సి.ఐ. జి ప్రసాదరావు మాట్లాడుతూ ఈ క్రింది ట్రాఫిక్ నియమాలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. వాహన రికార్డులు ఆర్సి, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఫిట్నెస్ సర్టిఫికేట్, పొల్యూషన్ సర్టిఫికేట్ కలిగి ఉండాలి,మద్యం సేవించి వాహనాలు నడపరాదు, వాహనాలని అతివేగంతో నడపరాదు, పరిమితి కి మించి ఆటోలలో అధిక లోడ్ ఎక్కించుకోరాదు,సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదు, ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలి,సీట్ బెల్ట్ ధరించి వాహనాలు నడపాలి,వాహనాలను రాంగ్ పార్కింగ్ చేయరాదు., మైనర్ డ్రైవింగ్ చేయరాదు, ఇన్సూరెన్స్ ప్రాముఖ్యత గురించి, రాంగ్ రూట్లో డ్రైవింగ్ చేయరాదు/ వన్ వేలోకి ప్రవేశించ రాదు.,ఆటో డ్రైవర్లు,ఆటోలోని ముందు సీట్లో ప్రయాణికులను కూర్చో బెట్టరాదని వారికి హెచ్చరించారు. ప్రతి వాహన చోదకుడు పై ట్రాఫిక్ నియమాలు ఖచ్చితంగా పాటించాలి లేని యెడల వారిపై చట్ట పరంగా చర్యలు తెసుకోబడతాయి అని తెలిపారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ సిబ్బంది శ్రీనివాసులు, మహేష్, శివ శంకర్, మధుసూధన్ మరియు ఆటో డ్రైవర్లు, వాహన చోదకులు తదితరులు పాల్గొన్నారు.

# పురుగుమందుల దుకాణాల తనిఖీ



**కమలాపురం కదిలించే వార్త (మే23)** కమలాపురం మండలంలోని వివిధ పురుగుమందుల దుకాణాలను ఏడిఏనరసింహారెడ్డి మరియు ఏవో ఏం సరస్వతి తనిఖీ చేసినారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పారాక్వాట్ డైక్లోరైడ్ 24% ఎస్ ఎల్ అను కలుపు మందును పరీక్ష నిమిత్తం 60 రోజులు బ్యాన్ చేయడం జరిగినది కావున కమలాపురం మండలంలోని వివిధ షాపులలో 98 లీటర్ల పారాక్వాట్ డై క్లోరైడ్ 24% ఎస్ ఎల్ 60 రోజులపాటు అమ్మ రాదని దుకాణదారులకు స్టాఫ్ సేల్స్ ఇవ్వడం జరిగినది. ఎవరైతే ప్రిన్సిపల్ సర్టిఫికెట్స్ లైసెన్స్ నందుఇంక్లూషన్ లేకుండా ఏ ప్రొడక్ట్స్ అమ్మ రాదని స్టాక్ రిజిస్టర్ బిల్ బుక్స్ తప్పనిసరిగా అప్డేట్ చేయాలని స్టాక్ బోర్డు ప్రైస్ లిస్ట్ డిస్ప్లే చేయాలని, లేనియెడల తప్పనిసరిగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని దుకాణదారులను హెచ్చరించారు.

# భక్తిశ్రద్ధలతో అంజన్నకు విశేష పూజలు




సింహాద్రిపురం కదిలించే వార్త మే 23

సింహాద్రిపురం గ్రామంలో అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేకువజామునే స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన అష్టోత్తర శతనామావళి ఆకు పూజ తదితర పూజ కైకర్యాల అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి శనివారం ,మంగళవారం భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ12 ఏళ్ల పాలనా కాలం ఒక చీకటి కాలం, శని కాలం.

- కాక్రోచ్ జనతా పార్టీ ఫాలోయర్ల సంఖ్య ఇందుకు నిదర్శనం.
- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.



వేంపల్లె కదిలించే వార్త మే 23

నరేంద్ర మోడీ ప్రధానమంత్రి పదవి పగ్గాలు చేబట్టి మే 26వ తేదీకి 12 సంవత్సరాలు పూర్తి అవుతుందని,ఈ 12 సంవత్సరాల మోడీ పాలనా కాలం భారతదేశ చరిత్రలో ఒక చీకటి యుగమని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ధ్వజమెత్తారు. శనివారం వేంపల్లిలో తులసి రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ 12 సంవత్సరాలలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని రంగాలలో వైఫల్యం చెందిందని అన్నారు. భారతదేశం ప్రధానంగా వ్యవసాయ ప్రధాన దేశమని, ఇటువంటి దేశంలో మోడీ పాలనలో వ్యవసాయ రంగం పూర్తిగా కుదేలైందని, రైతులు పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదని, వ్యవసాయం గిట్టుబాటుగాక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. దేశంలో నిరుద్యోగం వి లయతాండవం చేస్తోందని,ఉద్యోగాలు,ఉపాధి లేక నిరుద్యోగులు నిరాశ నిస్పృహలకు లోనవుతున్నారన్నారు. నిత్యావసర సరుకులు ధరలు, పెట్రోలు డీజీలు, వంట గ్యాస్,ఎరువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని సామాన్యులకు అందుబాటులో లేవని అన్నారు. సిబిఐ, ఈడి, ఐటి, ఎలక్షన్ కమిషన్,తదితర రాజ్యాంగ వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయని దుర్వినియోగం అయ్యాయని అన్నారు.మోడీ ప్రభుత్వం లీకుల ప్రభుత్వంగా, రద్దుల ప్రభుత్వంగా తయారైంది. మోడీ పాలనలో దాదాపు 89 సార్లు పరీక్ష పత్రాలు లీకయ్యాయని, దాదాపు 40 సార్లు పరీక్షలు రద్దు అయ్యాయని పేర్కొన్నారు.నీట్ లాంటి ప్రతిష్టాత్మక పరీక్షల పత్రాలు కూడా లీక్ కావడం,పరీక్ష రద్దు కావడం శోచనీయం. మోడీ పాలనా కాలంలో డాలర్ తో పోలిస్తే పోలిస్తే రూపాయి విలువ పాతాళానికి పడిపోయింది. దేశం అప్పుల భారత్ అయింది. 1947 నుంచి 2014 వరకు 67 సంవత్సరాల లో భారత ప్రభుత్వం 45 లక్షల కోట్లు రూపాయలు అప్పు చేయగా కేవలం 12 సంవత్సరాలలో మోడీ ప్రభుత్వం అదనంగా 155 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసిందన్నారు. ప్రపంచ దేశాలలో భారతదేశం తలసరి ఆదాయంలో 142 వ స్థానంలో, ఆకలి సూచికలో 101 వ స్థానంలో, మానవాభివృద్ధి సూచికలో 130 వ స్థానంలో, సంతోష సూచికలో 144 స్థానంలో ఉండడం అత్యంత గర్హనీయం. మోడీ 12 ఏళ్ల పాలనలో దేశ రాజధాని ఢిల్లీ నగరం కాలుష్యం కారణంగా జీవించడానికి యోగ్యము కాని స్థాయికి చేరుకోవడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వం మీద అసంతృప్తి,అసమ్మతి తెలియజేసేటందుకు ఏర్పాటు అయిన సోషల్ మీడియా కాక్రోచ్ జనతా పార్టీకి కేవలం ఐదు రోజుల్లో ఒక కోటి నలభై లక్షల మంది ఫాలోయర్లు వచ్చారు. మోడీ ప్రభుత్వం పై ఏ స్థాయిలో ప్రజల్లో వ్యతిరేకత, అసంతృప్తి ఉందో దీన్ని బట్టి తెలుస్తోంది. ఇప్పటికైనా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గుణపాఠాలు నేర్చుకొని రాబోవు మూడు సంవత్సరాలలోనైనా సుపరిపాలన అందించాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. లేకుంటే 2029 లోక్సభ సార్వత్రిక ఎన్నికల్లో మోడీ ప్రభుత్వం ఘోరమైన ఓటమిని చవి చూడక తప్పదని తులసి రెడ్డి హెచ్చరించారు.

# మసీదు ముత్తవలి రౌఫాను పరామర్శించిన నాయకులు



వేంపల్లె కదిలించే వార్త మే 23వేంపల్లె మర్కస్ మసీదుకు చెందిన ముత్తవలి, మైనార్టీ నాయకుడైన అబ్దుల్ రౌఫాను ఆయా రాజకీయ పార్టీల నాయకులు పరామర్శించారు. ఇటీవల కాలంలో మసీదు ముత్తవలి ఆర్ ఎంఎస్ అబ్దుల్ రౌఫా ప్రమాదవశాత్తు కింద పడడంతో కాలు విరగడం జరిగింది. దీంతో కర్నూలు ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించుకొని వేంపల్లెలోని తన స్వగృహంలో విశ్రాంత తీసుకోవడం జరిగింది. ఈ సంఘటన విషయం తెలియడంతో శనివారం మసీదు ముత్తవలి అబ్దుల్ రౌఫా ఇంటికి వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి వెళ్లి పరామర్శించారు. అలాగే ఘటనపై కుటుంబ సభ్యులతో అడిగి తెలుసుకొని రౌఫా ఆరోగ్యంగా ఉండేందుకు కుటుంబ సభ్యులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అలాగే పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డితో పాటు టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డిలు కూడ వెళ్లి అబ్దుల్ రౌఫాను పరామర్శించారు. రౌఫా యోగా క్షేమాలను కూడ అడిగి తెలుసుకున్నారు. ముత్తవలిని పరామర్శించిన వారిలో వైసీపీ నేతలు రామచంద్రారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మునీర్, టిడిపి నేతలు మహమ్మద్, వేమ కుమార్, వీరబద్ర, డాక్టర్ కరీముల్లా, పీరా సాహెబ్, డక్కా రమేష్, కాంగ్రెస్ నేతలు ఉత్తన్న, రామకృష్ణ, అమర్ తో పాటు పలువురు ఉన్నారు.

# శ్రీ వృషభాచలేశ్వరుని దర్శించుకున్న ఉప కమిషనర్ పట్టెంగురుప్రసాద్.



వేంపల్లె కదిలించ వార్త మే 23

దేవాదాయ ధర్మాదాయ శాఖ కర్నూల్ వారు వేంపల్లె లోని ఎద్దులకొండ పైన వెలసిన శ్రీ వృషభాచలేశ్వర స్వామి వారిని సతీసమేతముగాదర్శించుకున్నట్లు ఆలయ ఇఓ శుభాష్ ,చైర్మన్ పీవీ.రమణ తెలిపారు. వీరికి ఆలయ ముఖ్య అర్చకులు హరి ప్రవీణ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ చరిత్ర గురించి ముఖ్య అర్చకులను అడిగి తెలుసుకున్నారు. ఆలయ అభివృద్ధికి మరియు భక్తాదులకు కల్పించవలసిన సౌకర్యం ల గురించి ఆలయ అధికారులకు సూచనలు జారీచేశారు.

# వేసవి శిక్షణ శిబిరాలు విజ్ఞానాభివృద్ధికి తొడ్పటు ఇస్తాయి.

**- పులివెందుల ఆర్డీవో చిన్నయ్య**



వేంపల్లె కదిలించే వార్త మే 23

వేసవి శిక్షణ శిబిరాలు విజ్ఞానాభివృద్ధికి తొడ్పటు ఇస్తాయాని కాబట్టి ప్రతి విద్యార్థి వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకొని కొత్త విషయాలను తెలుసుకోవాలని పులివెందుల ఆర్డీవో చిన్నయ్య పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన వేసవి శిక్షణ శిబిరాన్ని శనివారం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పులివెందుల ఆర్డీవో చిన్నయ్య హాజరైనారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి ఆర్డీవో చిన్నయ్య మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులు చెడు అలవాట్లుకు గురి కాకుండా ఉండేందుకు అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని చెప్పారు. వేసవిలో విహార యాత్రలు, ఆటలతో కాలక్షేపం చేయకుండా శిక్షణ శిబిరాల్లో కొత్త విషయాలు తెలుసుకొనేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. అభ్యసన సామర్థ్యాలను పెంపొందించు కోవచ్చు అన్నారు. సెలవు దినాల్లో ఆటలతో పాటు చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. చదువుతో పాటు ఆటలు కూడ ముఖ్యమేనని తెలిపారు. ఆటలు ఆడడం వలన శారీరక, మానసిక స్థితి మెరుగు పడుతుందని తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో సుఖ సంతోషాలుగా ఉండాలంటే కష్ట పడి ఇష్టంగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. చెడు ఆలవాట్లు, ఆలోచనలతో భవిష్యత్తును నాశనం చేసుకోరాదని తెలిపారు. అనంతరం ఎస్ఐ తిరుపాల్ నాయక్, తహాశీల్దార్ మోహన్ కృష్ణలు మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్లుకు దూరంగా ఉంటే విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవచ్చు అన్నారు. తల్లిదండ్రులు నమ్మకాన్ని వమ్ము చేయకుండా క్రమ శిక్షణతో కూడిన విద్యను నేర్చుకోవాలని సూచించారు. గురువులను, పెద్దలను గౌరవించడం అనేది నేర్చుకోవాలని కోరారు. ప్రతి విద్యార్థిలో క్రమ శిక్షణ అనేది రావాలని చెప్పారు. ఉన్నత స్థాయి ఉద్యోగాలలో ఉన్న వారిని ఆదర్శంగా తీసుకోని చదవాలని కోరారు. సమయం వృధా చేసుకొంటే తిరిగి రాదని కాబట్టి ప్రతి విద్యార్థి సమయాన్ని వృధా చేయకుండా నిరంతరం చదువుపై శ్రద్ధ పెట్టాలని కోరారు. ప్రణాళిక బద్దంగా ఆటలకు, చదువుకు సమయం కేటాయించాలని తెలిపారు. దేశం పట్ల బాధ్యత కల్గి ఉండాలని సూచించారు. ఉచితంగా విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి ముందుకు వచ్చిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వేసవి శిక్షణ శిబిరంలో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు ఆర్డీవో చిన్నయ్య బహుమతులను అందజేశారు. అలాగే అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్డీవో చిన్నయ్య, ఎస్ఐ తిరుపాల్ నాయక్, తహాశీల్దార్ మోహన్ కృష్ణలకు ఘనంగా శాలువతో సత్కరించి అంబేద్కర్ చిత్ర పటాళ్ళులను అందజేశారు. అలాగే ఉచిత శిక్షణకు సహకరించిన ఉపాధ్యాయులకు కూడ ఆర్డీవో చేతుల మీదుగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బాలుర పాఠశాల హెచ్ఎం శ్రీనివాసులరెడ్డి, అంబేద్కర్ సేవా సమితి అధ్యక్షుడు బందెల రామాంజనేయులు, శిక్షణ శిబిరం నిర్వహకులు చింపిరి ఈశ్వరయ్య, ఇల్లూరు పుల్లయ్య, రఘురాముడు, కమతం నాగేంద్ర, పాళెం భరత్, చిట్టి ఓబులేసు, ఉపాధ్యాయులు, అంబేద్కర్ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్నికల బరిలో జనసేన అభ్యర్థులను నిలబెట్టుతాం.

**- పులివెందుల సమన్వయ కర్త డాక్టర్ హారీష్.**




వేంపల్లె కదిలించే వార్త మే 23

రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పులివెందుల నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో జనసేనా పార్టీకి చెందిన అభ్యర్థులను కూడ బరిలో నిలబెట్టుతామని పులివెందుల జనసేనా పార్టీ సమన్వయ కర్త డాక్టర్ హరీష్ పేర్కొన్నారు. శనివారం వేంపల్లెలో స్థానిక సంస్థల ఎన్నికలపై జనసేనా నేతలతో, కార్యకర్తలతో సమన్వయ కర్త డాక్టర్ హరీష్ సమావేశం అయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి నేతలతో కలిసి జనసేనా కార్యకర్తలను కూడ నిలబెట్టేందుకు ముందస్తు ప్రణాళికలను సిద్దం చేస్తున్నట్లు తెలిపారు. అ దిశగా జనసేన పార్టీని కూడ పులివెందుల నియోజకవర్గం వ్యాప్తంగా బలోపేతం చేస్తున్నట్లు చెప్పారు. వార్డు, ఎంపిటిసిల ప్రకారం జనసేనాకు చెందిన వ్యక్తులను ఎంపిక చేయాలనే దానిపై కార్యకర్తలతో చర్చిస్తున్నట్లు తెలిపారు. పులివెందుల నియోజకవర్గంలోని చక్రాయపేట, వేముల, లింగాల, సింహాద్రిపురం, వేంపల్లె, తొండూరు, పులివెందుల మండలాల్లో బలమైన అభ్యర్థులను నిలబెట్టుతామని తెలిపారు. పార్టీ కోసం పని చేస్తున్న కార్యకర్తలకు ముందుగా ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. కూటమి భాగస్వామ్యంలో తమ పార్టీకి చెందిన జనసేన కార్యకర్తలకు ఎక్కువ సీట్లు వచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేనా పార్టీకి చెందిన అభ్యర్థులు కూడ ఎక్కువ స్థానాలలో గెలిచే అవకాశాలు ఉన్నట్లు వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గోసల ఆంజనేయులు, పెదపల్లి సుధీర్ రెడ్డి, పసుపులేటి శ్యామ్, దేవా, బాబావల్లి, ఇదుపులపాయి జయచంద్ర, హితేష్ , ఇమాం భాష, థామస్ పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత వేంపల్లె దిశగా అడుగులు.

**- స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ - బీటెక్ రవి.**




వేంపల్లె కదిలించే వార్త మే 23

గుజరాత్ రాష్ట్రంలో అమలవుతున్న వినూత్న పారిశుధ్య విధానాన్ని ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటిసారిగా పులివెందుల నియోజకవర్గంలోని వేంపల్లె గ్రామ పంచాయతీలో ప్రయోగాత్మకంగా ప్రారంభించామని టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి తెలిపారు. ఆయన మాట్లాడుతూపగటిపూట ట్రాఫిక్, జనాల రద్దీ వల్ల పారిశుధ్య పనులకు ఆటంకం కలగకుండా ఉండేందుకు రాత్రి 9:00 - 9:30 తర్వాత ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.చుట్టుపక్కల పంచాయతీల నుంచి సుమారు 150-200 మంది పారిశుధ్య కార్మికులను రప్పించి, వారికి కళ్యాణ మండపంలో భోజనాలు ఏర్పాటు చేశారు.స్థానిక నాయకులు, డీపీఓ మరియు ఇతర అధికారుల పర్యవేక్షణలో కార్మికులకు వార్డుల వారీగా పనులు (టాస్క్) కేటాయించారు.వేంపల్లెలో ఎక్కడా చెత్త లేకుండా చేయడం, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించి ప్రజలకు రోగాలు రాకుండా చూడటమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. అలాగే జిల్లా కలెక్టర్ మద్దతుతో జరుగుతున్న ఈ ప్రయోగం, విజయవంతమైతే, భవిష్యత్తులో ఇతర గ్రామ పంచాయతీలు మరియు మున్సిపాలిటీలలో కూడా దీనిని అమలు చేస్తారు అని అన్నారు .పారిశుధ్య నిర్వహణకు ప్లాస్టిక్ వాడకం ప్రధాన ఆటంకంగా మారిందని, దీనిపై ప్రజల్లో పూర్తి స్థాయి అవగాహన రావాలని స్పష్టం చేశారు. లడఖ్ పర్యటనలో ప్లాస్టిక్ వాడకంపై అక్కడి ప్రజలు మరియు డ్రైవర్లు చూపిన కఠినమైన వైఖరిని, పర్యావరణ స్పృహను ఆయన ఉదాహరణగా వివరించారు.ప్లాస్టిక్ వ్యర్థాలను తినడంవల్ల అనేక ఆవులు ప్రాణాలు కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భావితరాల భవిష్యత్తు కోసం, పర్యావరణ పరిరక్షణ కోసం ఇప్పటి నుంచే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకునే అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్లాస్టిక్ రహిత వేంపల్లె దిశగా అడుగులు.

**- 50 ట్రాక్టర్లు చెత్త సేకరణ.**

**- పారిశుధ్యం సిబ్బందికి కన్వీనర్ ఆధ్వర్యంలో భోజనాలు.**







వేంపల్లె కదిలించే వార్త మే 12

ప్లాస్టిక్ రహిత వేంపల్లెను చేసేందుకు గుజరాత్ రాష్ట్రంలో అమలవుతున్న వినూత్న పారిశుధ్య విధానాన్ని ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటిసారిగా పులివెందుల నియోజకవర్గంలోని వేంపల్లె గ్రామ పంచాయతీలో ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. ఈనేపథ్యంలో టిడిపి పులివెందుల ఇన్ చార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి విన్నూత పారిశుద్ధ్య కార్యక్రమాన్ని ప్రారభించారు. పగటిపూట ట్రాఫిక్, జనాల రద్దీ వల్ల పారిశుధ్య పనులకు ఆటంకం కలగకుండా ఉండేందుకు రాత్రి సమయంలో పారిశుద్ధ్య పనులు చేసేందుకు జిల్లాలోని ఆయా పంచాయతీల్లో ఉన్న 200 పారిశుద్ధ్య సిబ్బందిని వేంపల్లెకు పిలిపించడం జరిగింది. దీంతో పారిశుద్ధ్య సిబ్బంది అందరికి టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేశారు. అనంతరం పారిశుద్ధ్య పనులకు టిడిపి ఇన్ చార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి ప్రారభించారు. స్థానిక నాయకులు, డీపీఓ, ఇతర అధికారుల పర్యవేక్షణలో కార్మికులకు వార్డుల వారీగా పనులు (టాస్క్) కేటాయించడం జరిగింది. దీంతో రాత్రి 9 గంటల నుండి తెల్లవారుజామున 4 గంటల వరకు గ్రామంలో అంత తిరిగి చెత్తను సేకరించి 50 ట్రాక్టర్లు చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేంపల్లెలో ఎక్కడా చెత్త లేకుండా చేయడం, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించి ప్రజలకు రోగాలు రాకుండా చూడటమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ గారి మద్దతుతో జరుగుతున్న ఈ ప్రయోగం విజయవంతమైతే, భవిష్యత్తులో ఇతర గ్రామ పంచాయతీలు మరియు మున్సిపాలిటీలలో కూడా దీనిని అమలు చేస్తున్నట్లు తెలిపారు. పారిశుధ్య నిర్వహణకు ప్లాస్టిక్ వాడకం ప్రధాన ఆటంకంగా మారిందని దీనిపై ప్రజల్లో పూర్తి స్థాయి అవగాహన రావాలని స్పష్టం చేశారు.లడఖ్ పర్యటనలో ప్లాస్టిక్ వాడకంపై అక్కడి ప్రజలు మరియు డ్రైవర్లు చూపిన కఠినమైన వైఖరిని అవలభిస్తారని చెప్పారు. ప్లాస్టిక్ వ్యర్థాలను తినడం వల్ల అనేక ఆవులు ప్రాణాలు కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.భావితరాల భవిష్యత్తు కోసం, పర్యావరణ పరిరక్షణ కోసం ఇప్పటి నుంచే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకునే అలవాటు చేసుకోవాలని సూచించారు. కార్మికులకు అందరికి టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి భోజనాలు ఏర్పాటు చేయడం హర్షనీయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు, అధికారులు పాల్గొన్నారు.

## రజక కమ్యూనిటీ హాల్ కు స్థల కేటాయించండి.

**- ఎమ్మార్వోను మర్యాదపూర్వకంగా కలిసిన అఖిల భారత రజక సంఘం జిల్లా అధ్యక్షుడు.**

**- కొండూరు చైతన్య కుమార్**



వేంపల్లె మండల ఎమ్మార్వో అఖిల భారత రజక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండూరు చైతన్య కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి రజకులకు సంబంధించిన పలు సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా రజక కమ్యూనిటీ హాల్ స్థల కేటాయింపు అంశాన్ని ఆయన ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.వేంపల్లె లో గవిమల్లేశ్వర స్వామి దేవాలయం సమీపంలోని పాపాగ్ని నది ఒడ్డున వందేళ్లకు పైబడిన రజక సంఘానికి చెందిన రెండు సత్రాలు ఉన్నాయని, వాటిని రజకులు ఎన్నో సంవత్సరాలుగా ఉపయోగించుకుంటూ వస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ఆ సత్రాలను తొలగించే పరిస్థితి ఏర్పడిందని చెప్పారు.ఈ నేపథ్యంలో సత్రాల వెనుక భాగంలో రజకుల కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని ఇప్పటికే జిల్లా కలెక్టర్ ను గ్రీవెన్స్ సెల్‌లో కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఆ అంశం ప్రస్తుతం పరిశీలనలో ఉన్నందున, కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఎమ్మార్వో కూడా పూర్తి వివరాలు తెలియజేసినట్లు చెప్పారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో సంబంధిత వివరాలను పూర్తిగా పరిశీలిస్తానని సానుకూలంగా స్పందించినట్లు కొండూరు చైతన్య కుమార్ తెలిపారు.


## వైయస్ రాజారెడ్డి 28వ వర్ధంతి ప్రజలకు అన్నదాన కార్యక్రమం




సింహాద్రిపురం కదిలించే వార్త మే 23 దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తండ్రి వైయస్ రాజారెడ్డి 28వ వర్ధంతి సందర్భంగా పులివెందుల పట్టణంలోని పడమటి ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద వైకాపా చేనేత ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మాజీ చైర్మన్ రసూల్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ లు హాజరై ఈశ్వరయ్య ఏర్పాటుచేసిన భోజనాన్ని ప్రజలకు వడ్డించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోళ్ల భాస్కర్, సోపాల వీర, నగిరిగుట్ట నాగరాజు, శ్రీరాములు, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతను రెచ్చగొట్టేందుకు వైఎస్సార్‌సీపీ కుట్రలు

**- వైఎస్సార్‌సీపీ ఫేక్ ప్రచారాలపై మండిపడ్డ ఎమ్మెల్సీ**



పులివెందుల కదిలించే వార్త మే 23:

టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ (డీఎస్సీ) మరియు క్రీడాకారుల ఉద్యోగాల భర్తీ ప్రక్రియపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మరియు వారి అనుకూల మీడియా 'సాక్షి' చేస్తున్న దుష్ప్రచారాన్ని పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ తమ ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా, రూపాయి అవినీతికి తావులేకుండా ఉద్యోగాల భర్తీ చేపడుతుంటే ఓర్వలేక జగన్ మోహన్ రెడ్డి బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు.తాను దొంగయితే పరులను నమ్మదన్నట్లు ఉంది జగన్ దుస్థితి అని కులాలు,మతాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలు విఫలం కావడంతో ఇప్పుడు నిరుద్యోగ యువతను రెచ్చగొట్టేందుకు వైఎస్సార్‌సీపీ కుట్రలు చేస్తోందన్నారు.ఇలాంటి తప్పుడు ప్రచారాలను ఇకపై సహించేది లేదని ఇదే ధోరణి కొనసాగితే సాక్షి మీడియాను రాష్ట్రం నుంచి బహిష్కరించే రోజులు దగ్గరలోనే ఉన్నాయి ఎమ్మెల్సీభూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఎలాంటి అవినీతి లేకుండా, కేవలం ప్రతిభ ఆధారంగానే దాదాపు 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులను అత్యంత తక్కువ సమయంలో భర్తీ చేయడం జరిగిందని స్పష్టం చేశారు.గత 7-8 నెలల క్రితమే పూర్తయిన ఈ ఉద్యోగాల భర్తీ ప్రక్రియపై, ఇప్పుడు పేపర్ లీకేజీ అంటూ సాక్షి మీడియాలో తప్పుడు మరియు నిరాధారమైన కథనాలను ప్రసారం చేయడాన్ని ఆయన తప్పుపట్టారు.క్రీడాకారుల కోటా కింద భర్తీ చేసిన ఉద్యోగాల సర్టిఫికేట్లను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అవి నిజమైనవని నిర్ధారించుకున్న తర్వాతే నియామకాలు చేపట్టారని ఇందులో ఎలాంటి అక్రమాలు జరగలేదని తెలిపారు.జగన్ మోహన్ రెడ్డి తన 5 ఏళ్ల పాలనలో ఒక్క ఉపాధ్యాయ పోస్టును కూడా భర్తీ చేయకుండా విద్యా వ్యవస్థను సర్వనాశనం చేశారని విమర్శించారు.అంతేకాకుండా వారి హయాంలో జరిగిన గ్రూప్-1 పరీక్షల్లో జరిగిన అక్రమాలను కోర్టు సైతం తప్పుపట్టిందని,దీనివల్ల 168 మంది అభ్యర్థుల భవిష్యత్తు అంధకారంలో పడిందని గుర్తు చేశారు.?భవిష్యత్తులో విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టుల భర్తీతో పాటు మరిన్ని ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, నిరుద్యోగులు ఇలాంటి ఫేక్ వార్తలను నమ్మవద్దని ఆయన పిలుపునిచ్చారు.

## తిరుపతిలో ఘనంగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ జన్మదిన వేడుకలు.




తిరుపతి రూరల్ కదిలించే వార్త 23 మే

తిరుపతిలోభారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ జన్మదిన వేడుకలను తిరుపతిలో బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక గోవిందరాజస్వామి ఆలయ దక్షిణ మాడ వీధిలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు స్థానిక వినాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, నితిన్ నబిన్ ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షుతో ఉండాలని ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా గుండాల గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ, నితిన్ నబిన్ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా మరింత బలోపేతం కావాలని, రాబోయే కాలంలో కూడా విజయకేతనం ఎగరవేస్తూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ సేవ కొనసాగించాలని ఆకాంక్షించారు. అలాగే, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో నితిన్ నబిన్ ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు గుండాల గోపీనాథ్ బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా మాజీ ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం యాదవ్ బిజెపి జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు ఎస్ మస్తాన్ బిజెపి తిరుపతి నార్త్ మండల అధ్యక్షుడు లోక ప్రభాకర్ నాయుడు కార్యదర్శి గుర్రంకొండ బాలాజీ బిజెపి సెంట్రల్ మండల ఉపాధ్యక్షుడు కొండమునాటి సుబ్రహ్మణ్యం రెడ్డి బిజెపి నాయకులు జయంత్ కుమార్ రామకృష్ణ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే నా ప్రధాన లక్ష్యం

### - ప్రజా దర్బార్ లో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి



పులివెందుల కదిలించే వార్త మే 23

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పనిచేస్తుందని ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం 7 గంటలకు వారి స్వగృహం నందు "ప్రజా దర్బార్" నిర్వహించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి. ప్రజల తన వద్దకు వచ్చిన ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ వారి వద్ద నుండి అర్జీలను సేకరించి కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది. మరి కొన్నింటిని సంబంధిత అధికారులకు సిఫారసు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. పేద ప్రజల ఇబ్బందులు అవసరాలు తొలగించేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమాల ద్వారా పరిష్కార మార్గం జరుగుతుందని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలన్నారు. ప్రజా సమస్య ఏదైనా తన దృష్టికి వస్తే పరిష్కార మార్గం తప్పనిసరిగా చూపించి న్యాయం చేస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులు సమాజానికి ఎంతో కీలకమైన సేవ

### - మహిళల అభ్యున్నతి కోసం ప్రత్యేక దృష్టితో పని చేస్తా
### - పులివెందులలో పారిశుద్ధ్య కార్మికులు, మహిళల సమస్యలు తెలుసుకున్న బీటెక్ రవి





పులివెందుల కదిలించే వార్త మే 23

పులివెందుల మున్సిపాలిటీలో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) పారిశుద్ధ్య కార్మికులు మరియు స్థానిక మహిళలతో ఆత్మీయంగా సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్న పని పరిస్థితులు, మౌలిక వసతులు, ఇతర ఇబ్బందులపై వారు తెలిపిన సమస్యలను శ్రద్ధగా విన్నారు.అలాగే స్థానిక మహిళలు ఎదుర్కొంటున్న తాగునీరు, పారిశుద్ధ్యం, ఉపాధి, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై కూడా చర్చించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ప్రభుత్వం తరపున ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తామని బీటెక్ రవి భరోసా ఇచ్చారు.పారిశుద్ధ్య కార్మికులు సమాజానికి ఎంతో కీలకమైన సేవ అందిస్తున్నారు. వారి సంక్షేమం, మహిళల అభ్యున్నతి కోసం ప్రత్యేక దృష్టితో పని చేస్తాం" అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ మున్సిపల్ కార్మికులు డ్వాక్రా సంఘ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై ముందస్తు ప్రణాళిక

### - పులివెందుల ఇన్చార్జ్. హరీష్.





పులివెందుల, కదిలించే వార్త మే :23

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపైముందస్తుప్రణాళికసిద్ధంచేస్తున్నట్లుజనసేన పార్టీ పులి వెందుల ఇంచార్జ్ డాక్టర్.హరీష్ పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలపై స్థానికేతర నేతలతో, కార్యకర్తలతో సమావేశమై భవిష్యత్తు ప్రణాళిక గురించి మాట్లాడడం జరిగింది. ఏ ఏ వార్డులల్లోఎవరెవరునినిలబెట్టాలి, ఎవరెవరిని ఎంపీటీసీగా నిలబె ట్టాలి, పులివెందుల టౌన్ లో ఎంతమంది పోటీ చేయాలి,వేముల, వేంపల్లి,లింగాల, తొండూరు, చక్రాయపేట, సింహాద్రిపురం తదితర మండలాల్లో ఎంతమందిని నిలబెట్టాలి, ఎవరెవరు పోటీలో నిలబడతారు అనే భవిష్యత్తు ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. మేము ఎక్కడైతే పులివెందుల నియోజకవర్గంలో పోటీ చేస్తున్నామో ఎంతమంది అభ్యర్థులను పోటీ రంగంలో నిలబెడతామో అంతమంది అభ్యర్థులు గెలుపు సాధించే దిశగా మమ్మురంగ ప్రయత్నాలు చేస్తామని తెలిపారు. మా నాయకుడు గెలుపొందిన 100% స్ట్రైక్ రేటుతో మేము కూడా ఎంతమంది అభ్యర్థులను నిలబెడతామో అందరిని గెలుపు దిశగా 100% స్ట్రైయిక్ రేట్ తో విజయం సాధిస్తామని ధీమా మాకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గోసల ఆంజనేయులు, పెదపల్లి సుధీర్ రెడ్డి, పసుపులేటి శ్యామ్, దేవా, బాబావల్లి, జై చంద్ర, హితేష్ , ఇమాం భాష , థామస్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల అభ్యున్నతికి పరితపించే వ్యక్తి వైయస్ రాజారెడ్డి

### - పులివెందుల ప్రాంత అభివృద్ధి పెద్దాయన ఆలోచనల ద్వారానే
### - ఘనంగా వైయస్ రాజారెడ్డి వర్ధంతి వేడుకలు





పులివెందుల కదిలించే వార్త మే 23

దివంగత వైయస్ రాజారెడ్డి ఆలోచనల ద్వారానే పులివెందుల ప్రాంత అభివృద్ధికి బీజాలు పడ్డాయని వైయస్ రాజారెడ్డి వర్ధంతి వేడుకలలో భాగంగా పలువురు పేర్కొన్నారు. పులివెందుల లోని స్థానిక పాత ఎమ్మెల్యే కార్యాలయం నందు శనివారం దివంగత నాయకులు వైయస్ రాజారెడ్డి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా మునిసిపల్ ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతికి వైయస్ రాజారెడ్డి పరితపించేవారని, దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి రాజకీయ అభివృద్ధికి వైయస్ రాజారెడ్డి ఎంతో తోడ్పాటు అందించారని, వైయస్ రాజారెడ్డి మరియు వైయస్ రాజశేఖర్ రెడ్డి లు చూపిన బాటలోనే వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరియు వైఎస్ అవినాష్ రెడ్డి మరియు ఇతర కుటుంబ సభ్యులు నడుస్తున్నారని ఏది ఏమైనా పులివెందుల ప్రాంత ప్రజలు ఈనాటికి పెద్దా యనను స్మరించుకుంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు, అనంతరం వైసీపీ నాయకుల ఆధ్వర్యం లో పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

# నాణ్యతతో కూడిన ఓటర్ల జాబితా సిద్ధం చేసేందుకు అందరూ సహకరించండి.

### - కమిషనర్ ఎఫ్.ఏ.సి. శారదా దేవి.



తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 23 మే

తిరుపతిలో కార్పొరేషన్ కార్యాలయంలో నాణ్యత మరియు పారదర్శకతతో కూడిన ఓటర్ల జాబితా సిద్ధం చేసేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి.), నియోజక వర్గ ఓటర్ నమోదు అధికారి శారదా దేవి పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్ పిలుపు మేరకు శనివారం సాయంత్రం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ా×=- ప్రత్యేక సమగ్ర సవరణ) కార్యక్రమం పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నియోజక వర్గ ఓటర్ నమోదు అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజక వర్గ ఓటర్ నమోదు అధికారి మాట్లాడుతూ పారదర్శకమైన, నాణ్యమైన ఓటర్ల జాబితా సిద్ధం చేసేందుకు అందరూ సహకరించాలని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ (ా×=) కార్యక్రమం నాణ్యతగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ క్రింద తెలిపిన షెడ్యూల్ మేరకు క్రమం తప్పకుండా పాటించాలని ఆదేశించారు. 1.సన్నాహాలు, శిక్షణ మరియు ముద్రణ05.06.2026 ్శీ 14.06.20262. దీూల ద్వారా ఇంటింటి పర్యటనలు15.06.2026 ్శీ 14.07.20263. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ14.07.20264.ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ 21.07.20265.దావాలు మరియు అభ్యంతరాల కాలం21.07.2026 ్శీ 20.08.20266. నోటీసు దశ / పరిష్కారానికి సంబంధించిన దావాలు ు అభ్యంతరాలు21.07.2026 ్శీ 18.09.20267.తుది ఓటర్ల జాబితా ప్రచురణ22.09.2026 ఉంటుందని తెలిపారు. పోలింగ్ స్టేషన్ల విభజన ప్రతిపాధనపై అభ్యంతరాలు ఉంటే చెప్పాలని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల బి.ఎల్.ఏ ల జాబితాలు రెండు రోజుల్లో సమర్పించాలని కోరారు. జూన్ 10 నుండి 13 వరకు జరిగే బి.ఎల్.ఏ ల ఒరియంటేషన్ కార్యక్రమం కు తప్పక హాజరు కావాలని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, అర్బన్ తహసీల్దార్ సురేష్ బాబు, ఎన్నికల ఉప తహసీల్దార్ సుధాకర్ నాయక్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో ప్రజలు భాగస్వాములు కావాలి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కూటమి నాయకులు పాల్గొన్నారు



తిరుపతి రూరల్ కదిలించే వార్త 23 మే

తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా నిలపడంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. శనివారం ఉదయం నారాయణపురం వద్ద ఉన్న చేపల మార్కెట్ వద్ద ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తో పాటు డిప్యూటీ కమిషనర్ అమరయ్య, గ్రీనరి అండ్ బ్యూటిఫికేషన్ ఛైర్పర్సన్ సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, గంగమ్మ గుడి ఛైర్మన్ మహేష్ యాదవ్, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివం, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమారమ్మ, రజక కార్పొరేషన్ డైరెక్టర్ కరాటే చంద్ర తదితరులు పాల్గొని ప్రారంభించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులు, ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి పరిసరాలను శుభ్రపరిచారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ జూన్ 22వ తేది వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపాల్టీలు, కార్పొరేషన్స్ లో జరుగుతుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. నాలుగు వారాలు పాటు జరిగే ఈ కార్యక్రమంలో ఒక్కో వారం ఒక్కో అంశంతో నగరాన్ని శుభ్రపరచడమే ఆపరేషన్ క్లీన్ స్వీప్ లక్ష్యమని ఆయన చెప్పారు. స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున భాగస్వాములు కావాలని ఆయన కోరారు. స్వచ్ఛసర్వేక్షణ్ లో భాగంగా పరిసరాల పరిశుభ్రతకు ప్రధానమంత్రి నరేంద్ర మోది ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన చెప్పారు. స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ప్రతి మూడవ శనివారం పరిశుభ్ర నగరాలు, పంచాయితీల కోసం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమం లో సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపీ దేవికుమారి, డి.ఈ. లు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


## ఉత్తమారెడ్డి, రోఫాలను పరామర్శించిన తులసి రెడ్డి.



వేంపల్లె కదిలించే వార్త మే 23

వేంపల్లె చౌడమ్మ దేవాలయం వీధి కి చెందిన ఉత్తమారెడ్డి ఇటీవల బెంగళూరులో తన రెండు మోకాళ్ళకు శస్త్ర చికిత్స చేయించుకుని స్వగృహానికి చేరుకున్నాడు. ఈ విషయం తెలిసిన తులసి రెడ్డి ఉత్తమారెడ్డిని పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఉత్తమారెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అదేవిధంగా వేంపల్లి గాంధీ బజార్ కు చెందిన రోఫా కిందపడి కుడి తుంటి ఎముక విరగడం జరిగింది . కర్నూల్ లో శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటికి వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న తులసి రెడ్డి రోపా ఇంటికి పోయి ఆయనను పరామర్శించి ఆయన యోగక్షేమాలు తెలుసుకున్నారు. తులసి రెడ్డి వెంట కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి,రమణ, సుబ్బారెడ్డి,పవన్ తదితరులు ఉన్నారు.

## చైతన్య స్కూల్ విద్యార్థులకు రెవెరిఫికేషన్ లో పెరిగిన మార్కులు.




వేంపల్లె కదిలించే వార్త మే 23

ఇటీవల నిర్వహించిన పబ్లిక్ పరీక్షల ఫలితాల అనంతరం వేంపల్లె శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థులు రీవెరిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకు న్నారు. అందులో మొత్తం 10 మంది విద్యార్థులకు మార్కులు పెరగడం విశేషమని పాఠశాల కరెస్పాండెంట్ బి.చక్రపాణి రెడ్డి తెలియచేసారు. మహమ్మద్ షోయబ్ -580 నుండి 582, పి. తులసి రామ్ రాయల్ -572 నుండి 574 , జి . ధరణిరెడ్డి -565 నుండి 567 కి , యస్. ప్రణవ్ -556 నుండి 558 కి , కె . భానుచంద్ర రెడ్డి -520 నుండి 521 కి , పీ. మైత్రేయి -519 నుండి 520 కి డి . తనుశ్రీ -462 నుండి 464 కి , కె రేవంత్ రెడ్డి-447- నుండి 450 కి పెరిగాగాయని తెలియ చేసారు.విద్యార్థులు వారి పై పెట్టుకున్న నమ్మకంతో ఇది సాధ్యమయ్యాయి. రీవెరిఫికేషన్ అనంతరం మార్కులు పెరగడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## డీలిమిటేషన్పై మంత్రి లోకేష్ వ్యాఖ్యలకు కాంగ్రెస్ పార్టీ కౌంటర్.


### - రాజ్యాంగ స్ఫూర్తిని వక్రీకరించవద్దు -- ప్రజాస్వామ్య సమతుల్యతను కాపాడాలి.
### --- డీసీసీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి



కడప మే 23 కదిలించే వార్త

డీలిమిటేషన్ అంశంపై మంత్రి నారా లోకేష్ చేసిన వ్యాఖ్యలు చరిత్రను, రాజ్యాంగ స్ఫూర్తిని, అలాగే కాంగ్రెస్ పార్టీ పాత్రను పూర్తిగా వక్రీకరించే విధంగా ఉన్నాయి. "కాంగ్రెస్ ఎందుకు డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకించింది?" అని ప్రశ్నించడం కంటే, "దేశ సమాఖ్య వ్యవస్థను, రాష్ట్రాల హక్కులను, జనాభా నియంత్రణలో ముందున్న రాష్ట్రాల న్యాయమైన ప్రాతినిధ్యాన్ని ఎలా కాపాడాలి?" అనే ప్రశ్న వేయాలన్నారు. శనివారంకడప కాంగ్రెస్ కార్యాలయం నుంచి ఎన్.డి. విజయజ్యోతి ఒక ప్రకటన విడుదల చేస్తూ. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 81, ఆర్టికల్ 82 ప్రకారం ప్రతి జనగణన అనంతరం లోక్‌సభ స్థానాల పునర్విభజన జరగాలి. ఆర్టికల్ 81 (2) ప్రకారం ప్రతి రాష్ట్రానికి జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించాలన్నారు. అయితే 1970లలో దేశవ్యాప్తంగా కుటుంబ నియంత్రణ కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు, జనాభా నియంత్రణలో విజయవంతమైన రాష్ట్రాలు రాజకీయంగా నష్టపోకూడదనే ఉద్దేశంతో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా 1971 జనగణన ఆధారంగా సీట్ల పునర్విభజనను తాత్కాలికంగా నిలిపివేశారు. తరువాత భారత రాజ్యాంగంలోని 84వ సవరణ చట్టం (2001) ద్వారా, లోక్‌సభ మరియు రాష్ట్ర శాసనసభలలోని స్థానాల (సీట్ల) పునర్విభజనను 2026 వరకు (తరువాత జనాభా లెక్కలు వచ్చే వరకు, కనీసం 2031 దాకా) నిలిపివేయడం జరిగింది. జనాభా నియంత్రణ చర్యలు చేపట్టిన రాష్ట్రాలకు నష్టం జరగకుండా, దేశంలో ప్రతి రాష్ట్రానికి సమాన ప్రాతినిధ్యాన్ని కాపాడటానికి ఈ సవరణ చేశారు.ఇది కాంగ్రెస్ పార్టీ దేశ సమాఖ్య వ్యవస్థను కాపాడటానికి తీసుకున్న చారిత్రక నిర్ణయం. దక్షిణ భారత రాష్ట్రాలు --- ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక --- కుటుంబ నియంత్రణను సమర్థంగా అమలు చేసి జనాభా వృద్ధిని నియంత్రించాయి. ఇప్పుడు కేవలం జనాభా ఆధారంగా సీట్లను పెంచితే, ఈ రాష్ట్రాల రాజకీయ ప్రాధాన్యం తగ్గిపోతుంది. అంటే "జనాభా నియంత్రించిన రాష్ట్రాలకు శిక్ష, నియంత్రించని రాష్ట్రాలకు బహుమతి" ఇచ్చినట్టవుతుందన్నారు. మంత్రి లోకేష్ ఆర్టికల్ 81 ని ప్రస్తావిస్తూ 1971 జనగణన ఆధారంగా ఫ్రీజ్ చేశారని చెబుతున్నారు. అదే కాంగ్రెస్ పార్టీ తీసుకున్న దూరదృష్టి గల నిర్ణయం. ఆ నిర్ణయమే దేశంలో సమతుల్య సమాఖ్య వ్యవస్థను కాపాడింది. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అడుగుతున్నది కూడా అదే --- దేశ ఏకత్వం, రాష్ట్రాల సమాన ప్రాతినిధ్యం, ఫెడరల్ నిర్మాణం దెబ్బ తినకూడదన్నారు. డీలిమిటేషన్ అనేది కేవలం సీట్ల సంఖ్య పెంపు కాదు. ఇది దేశ రాజకీయ శక్తి సమతుల్యతను ప్రభావితం చేసే అంశం. "ఒక వ్యక్తి -- ఒక ఓటు -- ఒక విలువ"అనే సూత్రంతో పాటు "సహకార సమాఖ్య వాదం"అనే రాజ్యాంగ ఆత్మను కూడా పరిరక్షించాలన్నారు..అలాగే ఆర్టికల్ 14 (సమానత్వ హక్కు), ఆర్టికల్ 368 (రాజ్యాంగ సవరణ ప్రక్రియ), మరియు భారత సమాఖ్య వ్యవస్థకు సంబంధించిన ప్రాథమిక నిర్మాణ సిద్ధాంతం ప్రకారం కూడా ఏ నిర్ణయం తీసుకున్నా రాష్ట్రాల మధ్య అసమానతలు పెరగకుండా చూడాలి.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడింది. డీలిమిటేషన్ పేరుతో దక్షిణ భారత రాష్ట్రాల గొంతును బలహీనపరిచే ప్రయత్నాలను ప్రజలు అంగీకరించరన్నారు.కాబట్టి మంత్రి లోకేష్ చరిత్రను పూర్తిగా అధ్యయనం చేసి మాట్లాడాలి. కాంగ్రెస్ పార్టీ డీలిమిటేషన్ను వ్యతిరేకించడం కాదు; రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా జరిగే అన్యాయ పునర్విభజనను వ్యతిరేకిస్తుందని లోకేష్ కు హితువు పలికారు.

# కమల్ అమృత్ వాణి-144



సత్యవాక్యరతో నిత్యం విశ్వాసం లభతే జనైః ।
మృషావాదపరః పుంసాం న కదాచిద్విశస్యతే ॥
తాత్పర్యం.
సత్యంగా మాట్లాడే వ్యక్తిని అందరూ నమ్ముతారు.
అబద్ధం నమ్మకాన్ని కోల్పోయేలా చేస్తుంది.సత్యం ధైర్యాన్ని ఇస్తుంది.నిజాయితీ వ్యక్తిత్వాన్ని నిర్మిస్తుంది.అబద్ధం తాత్కాలిక లాభమే ఇస్తుంది.సత్యం శాశ్వత గౌరవాన్ని ఇస్తుంది.మాటల్లో నిజం ఉండాలి.సత్యమే విశ్వాసానికి పునాది.
-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

# 30 ఆంధ్రా బెటాలియన్ ఆధ్వర్యంలో ఎన్.సి.సి క్యాడెట్లకు విపత్తు నిర్వహణపై శిక్షణ




కడప మే 23 కదిలించే వార్త

తుపాన్లు, వరదలు, భూకంపాలు వంటి ప్రకృతి లేదా మానవ నిర్మిత విపత్తుల వల్ల ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించడానికి విపత్తు సమయంలో, తర్వాత తక్షణ సహాయక చర్యలు చేపట్టడంలో ఎన్.సి.సి క్యాడెట్లు ముందుండాలని 30 ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ అధికారి కల్నల్ సూర్యనారాయణమూర్తి అన్నారు. కడప నగరంలోని తెలుగుగంగా కాలనీలో 30 ఆంధ్రా బెటాలియన్ ఆధ్వర్యంలో విపత్తు నిర్వహణపై ఎన్.సి.సి క్యాడెట్లకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విపత్తు నిర్వహణ విభాగం డైరెక్టర్, డిప్యూటీ కలెక్టర్ హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల సమయంలో ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించడానికి, బాధితులను ఆదుకోవడానికి యువతను సిద్ధం చేయడమే 'యువ ఆపద మిత్ర' పథకం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఎన్.సి.సి క్యాడెట్లందరూ ఇందులో తమ పేర్లు నమోదు చేసుకుని ప్రకృతి విపత్తుల సమయంలో సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణలో ప్రథమ చికిత్స, సురక్షిత తరలింపు విధానాలు, విపత్తు సమయంలో కమ్యూనికేషన్, సహాయక చర్యల నిర్వహణపై క్యాడెట్లకు ఆచరణాత్మక శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ లలిత్ బాబు, క్యాంప్ అడ్జటెంట్ కెప్టెన్ డాక్టర్ నీలయ్య, క్వార్టర్ మాస్టర్ లెఫ్టినెంట్ నాగశేషాద్రి, ట్రైనింగ్ ఆఫీసర్ కిరణ్ కుమార్, సెక్యూరిటీ ఆఫీసర్ సురేంద్ర నాయక్, ఎన్.సి.సి అధికారులు జయచంద్ర బాబు, చిరంజీవి, శామ్యూల్, మెహబూబ్ బాషా, పరేడ్ శిక్షకులు సుబేదార్ సునీల్ కుమార్ మాలిక్, సుబేదార్ అనిల్ కుమార్, దిలీప్ పాల్, బాలకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, ఆఫీస్ సూపరింటెండెంట్ సరస్వతి, మల్లేశ్వరి, గుణశేఖర్, పుష్పరాజ్, రాజగోపాల్ రెడ్డి, శివప్రసాద్, గౌస్ బాషా, అంకయ్య మరియు సీనియర్ క్యాడెట్ దిలీప్, కాసిఫ్, ఖుషి మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమం అన్నపూర్ణ సేవా సంస్థ కడప



కడప మే 23 కదిలించే వార్త

కడపలోని రిమ్స్ హాస్పిటల్ ఆవరణంలో "అన్నపూర్ణ సేవా సంస్థ కడప" ఆధ్వర్యంలో 600 మందికి అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. అమెరికాలో నివసిస్తున్న కొండారెడ్డి నాన్న వర్ధంతి సందర్భంగా ఈ సేవా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ సేవా సంస్థ కడప సభ్యులు చల్లా అమర్ నాథ్ రెడ్డి, చలమకుంట అమర్ నాథ్ రెడ్డి, అండ్లూరి శివారెడ్డి, కోడూరు అనంత్ రెడ్డి, అస్మా రెడ్డి, చాంద్ బాషా తదితరులు పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అలాగే వివిధ సేవా సంస్థల ప్రతినిధులు కూడా హాజరై తమ సహకారాన్ని అందించారు.సమాజ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న "అన్నపూర్ణ సేవా సంస్థ కడప" ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించాలని సభ్యులు తెలిపారు.

# పేదలకు అన్నదానం,దుప్పట్లు పంపిణీ




కడప మే 23 కదిలించే వార్తకడప నగరం శంకరాపురం చెందిన తిరుమల టింబర్ డిపో అధినేత శ్రీ కంచి గోపికృష్ణ జన్మదిన సందర్భంగా శనివారం కడప జిల్లా పరిషత్ ఆవరణంలోని ప్రేమాలయ, పట్టణ నిరాశయుల వసతి గృహంలోని నిరాశలకు శ్రీ సాయి యువజన సేవా సంఘం చైర్మన్ మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం దుప్పట్లు పంపిణీ నిర్వహించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి వృద్ధులకు కేకులు పంపిణీ నిర్వహించి, తిరుమల టింబర్ డిపో అధినేత కంచి గోపికృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మంచి మనసున్న మనిషి మ శ్రేయోభిలాషి తిరుమల టింబర్ డిపో అధినేత కంచి గోపికృష్ణ జన్మదిన వేడుకలను శనివారం జడ్పీ కాంపౌండ్ లో గల ప్రేమాలయ, నిరాశయుల వసతి గృహంలోని అనాధ వృద్ధుల నడుమన జరుపుకోవడం వారికి అన్నదాన కార్యక్రమము దుప్పట్లు పంపిణీ నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు. మంచి కార్యక్రమాలకు మంచి మనసుతో స్పందించి సాయం అందించే గొప్ప మనసు ఉన్న వ్యక్తి తిరుమల టింబర్ డిపో అధినేత కంచి గోపికృష్ణ అన్నారు.ఆ భగవంతుని ఆశీస్సులతో ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని భగవంతుని ఆశీస్సులతో పాటు మీలాంటి పెద్దల ఆశీస్సులు కూడా ఉండాలని కోరుకుంటూ... అన్నదాన కార్యక్రమానికి సహకరించిన తిరుమల టింబర్ డిపో అధినేత కంచి గోపికృష్ణ సోదరుడు శ్రీ సూర్య డెవలపర్స్ అధినేత (హెచ్ వై డి ) కంచి సురేంద్రనాథ్ (సూరి) కి వసతి గృహ నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రేమాలయ నిరాశయుల వసతి గృహ నిర్వాకులు శ్రీనివాసులరెడ్డిశ్రీ సాయి యువజన సేవా సంఘం సభ్యులుశంకరాపురం సుబ్బరాయుడు, వెంకటాద్రి, వల్లి భాష (బొమ్మన్),ఖాదర్ భాష,తదితరులు పాల్గొన్నారు.

# మిథున లగ్నంలో దివ్యంగా ప్రారంభమైన శ్రీ గోవిందరాజస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు

## - వేదఘోషలు, గోవింద నామస్మరణల నడుమ ఘనంగా ధ్వజారోహణం



**తిరుపతి కదిలించే వార్త 23 మే**

తిరుపతిలోముక్కోటి దేవతలకు ఆహ్వానంగా ధ్వజారోహణ మహోత్సవంఆధ్యాత్మిక శోభతో ముస్తాబైన తిరుపతి -- బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లుపెద్దశేష వాహనంపై భక్తులను కటాక్షించనున్న శ్రీ గోవిందరాజస్వామివేదఘోషలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవింద నామస్మరణల నడుమ తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం ఉదయం మిథున లగ్నంలో ధ్వజారోహణ మహోత్సవంతో వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 7.35 నుండి 8.49 గంటల మధ్య గరుడ చిత్రంతో అలంకరించిన ధ్వజపటాన్ని ధ్వజస్తంభంపై ప్రతిష్ఠించి బ్రహ్మోత్సవాలకు శుభారంభం పలికారు. అనంతరం స్వామివారి ఆస్థానం ఘనంగా నిర్వహించారు.అంతకుముందు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామివారు, ధ్వజపటం, చక్రత్తాళ్వార్, పరివార దేవతలు వెండి తిరుచ్చిపై నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. ఈ దివ్య ఊరేగింపుతో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను స్వామివారే స్వయంగా పర్యవేక్షిస్తారనే ఆధ్యాత్మిక విశ్వాసం భక్తులను అలరించింది.అనంతరం అర్చకులు విష్వక్సేన ఆరాధన, వాస్తుహోమం, గరుడ లింగహోమం, గరుడ ప్రతిష్ఠ, రక్షాబంధనం తదితర వైదిక కార్యక్రమాలను నిర్వహించారు. మిథున లగ్నంలో ధ్వజారోహణం నిర్వహించి 18 గణాలు, ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు.తదనంతరం ఉదయం 10.30 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామివారి ఉత్సవమూర్తులకు వైభవంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీరు, పసుపు, చందనంతో అభిషేకాలు నిర్వహించగా భక్తులు భక్తి పరవశులయ్యారు.సాయంత్రం 5.30 నుండి 6 గంటల వరకు ఊంజల్ సేవ, రాత్రి 7 గంటలకు పెద్దశేష వాహనసేవ వైభవంగా జరుగనుంది. పెద్దశేష వాహనంపై స్వామివారు మాడవీధుల్లో విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు.బ్రహ్మోత్సవాల సందర్భంగా టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. వేసవి దృష్ట్యా చలువ పందిళ్లు, వైట్ పెయింటింగ్, రంగవల్లులు, విద్యుత్ దీపాలంకరణలు, ఆకర్షణీయ పెయింటింగ్స్, పుష్పాలంకరణలతో ఆలయ పరిసరాలను ఆధ్యాత్మిక శోభతో తీర్చిదిద్దింది.అదేవిధంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్ట్, దాససాహిత్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ప్రతిరోజూ భక్తి సంగీత, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ శ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీ శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి, ఆలయ డిప్యూటీ ఈవో శ్రీమతి వి.ఆర్. శాంతి, ఏఈవో ఏబీ నారాయణ చౌదరి, సూపరింటెండెంట్లు శ్రీ శేషగిరి, చిరంజీవి, టెంపుల్ ఇన్స్పెక్టర్ ధనుంజయరావు, శ్రీ రంజిత్ , అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తిరుపతి జిల్లాలోని సుమారు 450 మంది రౌడీ షీటర్లు, గంజా మరియు పోక్సో కేసులో ముద్దాయిలకు మెగా కౌన్సెలింగ్ మరియు సామూహిక ప్రతిజ్ఞ.

- చట్టానికి లోబడి నడుచుకుంటే గౌరవిస్తాం, చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే చట్టం విలువ తెలియజేస్తాం.
- సత్ప్రవర్తన తో మెలిగితే సరి...లేదా తాట తీస్తాం...జిల్లా ఎల్ సుబ్బారాయుడు.ఐపీఎస్.,
- ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తిరుపతి లో నేరాలకు, నేరస్థులకు చోటు లేదు.
- ఆధ్యాత్మిక నగరంలో నేర రహిత, గంజాయి రహిత జిల్లా ఏర్పాటు ప్రధాన లక్ష్యం.
- చట్టాన్ని చేతిలోకి తీసుకొని పదే పదే నేరాలలో పాల్గొన్న- 13 మంది పైైాణ యాక్ట్ నమోదు.
- గంజాయి కేసులలో పదే పదే ఉన్న వాళ్ల పైన 17 మంది పైనూాxుచీణూూ క్రింద నమోదు.
- నేరస్తులకు చివరి హెచ్చరిక -- మారకుంటే జిల్లా బహిష్కరణ కి కూడా వెనుకాడే ప్రసక్తే లేదు.
- రౌడీయిజం, గంజాయి, మహిళలపై నేరాలకు తిరుపతి జిల్లాలో నో టాలరెన్స్
- పవిత్ర తిరుపతి ప్రతిష్టను దెబ్బతీసే వారిపై ఉక్కుపాదం.
- మారితే ఆదరిస్తాం... మళ్లీ నేరం చేస్తే చట్టం ఎలా వుంటుందో చూపిస్తాం" జిల్లా ఎస్పీ.
- గంజాయి వినియోగదారులు, సరఫరాదారులపై ప్రత్యేక నిఘా ఆధునిక టెస్టింగ్ వ్యవస్థ.
- తిరుపతిని శాంతియుత, సురక్షిత జిల్లాగా మార్చడమే పోలీసుల లక్ష్యం.
- మహిళలు, చిన్నారుల భద్రత విషయంలో రాజీ లేదన్న జిల్లా పోలీస్ శాఖ.
- ప్రజల భరోసానే పోలీసుల బలం -- నేరస్థుల్లో భయం సృష్టించే కఠిన చర్యలు.





**తిరుపతి క్రైమ్ కదిలించే వార్త 23 మే**

తిరుపతి జిల్లా కార్యాలయంలో ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్. ఆధ్వర్యంలో ఈరోజు తిరుపతి పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న రౌడీ షీటర్లు, గంజాయి కేసుల్లో నిందితులు, దొంగతనాలకు పాల్పడే వ్యక్తులు, పోక్సో కేసుల ముద్దాయిలకు ప్రత్యేక మెగా కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. సమాజంలో శాంతిభద్రతలను పరిరక్షించడం, ప్రజల్లో భద్రతా భావన పెంపొందించడం, నేరస్థుల్లో మార్పు తీసుకురావడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమానికి సుమారు 450 మంది హాజరయ్యారు. వీరిలో రౌడీ షీటర్లు, గంజాయి విక్రేతలు మరియు వినియోగదారులు, దొంగతనాలకు పాల్పడే వ్యక్తులు, ముఖ్యంగా మైనర్ బాలికలపై అఘాయిత్యాలకు పాల్పడిన పోక్సో నిందితులు ఉన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 257 చీణూూ షీట్లు, 184 ాూజూూ షీట్లు ఓపెన్ చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. అలాగే 13 మంది రౌడీ షీటర్ల పైన ాణ యాక్ట్ , గంజాయి మరియు డ్రగ్స్ సరఫరా చేస్తున్న 17 మందిపైా×ుచీణూూ ాూష్ నమోదు చేసి జైలుకు పంపినట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తీవ్ర స్వరంతో మాట్లాడుతూ, "తిరుపతి వంటి పవిత్ర ప్రాంతంలో రౌడీయిజం, గంజాయి, మహిళలపై నేరాలు, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదు. ఒకసారి రౌడీ షీట్ ఓపెన్ అయితే ప్రతి కదలికపై పోలీసుల నిఘా ఉంటుంది. మళ్లీ నేరాలకు పాల్పడితే ాణ ాూష్, వంటి కఠిన చర్యలు తప్పవు" అని హెచ్చరించారు.అలాగే "మార్పు చెందితే పోలీస్ శాఖ మీకు అండగా ఉంటుంది. కానీ ప్రజల ప్రశాంతతకు భంగం కలిగించే వారిని చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షించేందుకు వెనుకాడం" అని స్పష్టం చేశారు.కార్యక్రమంలో గంజాయి వినియోగాన్ని గుర్తించే ఆధునిక యూరిన్ టెస్ట్ విధానంపై అవగాహన కల్పించారు. ఆధునిక టెక్నాలజీని అందుబాటులోకి తీసుకురావడం ద్వారా కేవలం ఐదు నిమిషాల్లో యూరిన్ టెస్ట్ ద్వారా గంజాయి వినియోగాన్ని గుర్తించవచ్చని, గత 30 రోజుల వరకు వినియోగ చరిత్ర బయటపడుతుందని చెప్పారు. పరీక్షల్లో పాజిటివ్ వచ్చిన వారి ద్వారా గంజాయి సరఫరా గొలుసును గుర్తించి మూలాలను పూర్తిగా అణచివేస్తామని హెచ్చరించారు.తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ప్రజల భద్రత, మహిళలు మరియు చిన్నారుల రక్షణ, నేర నియంత్రణ విషయంలో అత్యంత కట్టుదిట్టంగా వ్యవహరిస్తోందని, ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ప్రశాంత వాతావరణం కల్పించడం తమ బాధ్యత అని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్. పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శ్రీ వెంకట్రావు (పరిపాలన), అదనపు ఎస్పీ శ్రీ రవిమనోహర చారి (శాంతి భద్రతలు),అదనపు ఎస్పీ శ్రీ శ్రీనివాస్ (క్రైమ్స్),అదనపు ఎస్పీ శ్రీనివాస్ రావు (సాయుధ దళం),డియస్పీ లు ,శ్రీ భక్త వత్సలం ,శ్రీమతి గీతా కూమారి(ఎస్బి), శ్రీమతి శ్రీ లత (మహిళా పోలీస్ స్టేషన్) సిఐలు, ఎస్సైలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# మానవతను చాటుకున్న వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ బహరైన్ సభ్యులు : గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ బి.హెచ్

**కడప మే. 23 కదిలించే వార్త**



తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం బొజ్జ వారి పల్లి రాఘవ రాజాపురం కు చెందిన తుమ్మలూరు సుబ్బలక్ష్మమ్మ గత పది సంవత్సరాలుగా బహ్రెయిన్ పనిచేస్తున్నారు. 6 నెలల క్రితం బెహరిన్ లో రోడ్డు దాటుతుండగా కారు ప్రమాదానికి గురై కోమాలోకి వెళ్ళినారు. ఎవరూ పట్టించుకోకపోవడంతో ఒక అనాధ లాగా ఉండేవారు. ఈ విషయాన్నీ కేరళ కు చెందిన హోప్ వెల్ఫేర్ అసోసియేషన్ బహరైన్ సభ్యులు సుబు, సుధీర్, షాజీ బహరైన్ సల్మానియా ఆసుపత్రి లో ఉన్న విషయాన్ని వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఒరుసు నాగరాజు, సుబ్బలక్ష్మమ్మ విషయం తెలుసుకొని ఆసుపత్రికి వెళ్లి ఆమెను పరామర్శించి ఆసుపత్రి వర్గాల వారిని విచారించగా ఆమె వివరాలు తెలియజేసినారు. సుబ్బలక్ష్మమ్మ కోమా నుంచి బయటకు వచ్చిన కూడా మాట్లాడే పరిస్థితి మరియు నడవ లేని పరిస్థితి నాగరాజు ఆమె పాస్పోర్ట్ ఆధారం చేసుకొని వారి కుటుంబ సభ్యులకు విషయం వివరించినారు. ఆమె వివరాలు తెలుసుకొనగా సుబ్బలక్ష్మమ్మ తన భర్తకు రెండవ భార్య కానీ భర్త కూడా చాలా సంవత్సరాల క్రితమే చనిపోయినారు. పిల్లలు లేరు అమ్మ నాన్న అన్నదమ్ములు కూడా లేరు కొంతమంది బంధువులను సంప్రదించి సుబ్బలక్ష్మమును తిరిగి ఇండియాకు పంపుటకు ప్రయాణ ఖర్చు భారత రాయకార్యలయం ఇస్తుంది ప్రతి నెల ఆమె అయ్యే ఖర్చు వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ బహరైన్ కమిటీ సభ్యులు భరిస్తారని తెలియజేసినారు. ఆమెను చూసుకోవాలని బంధువులు ఎవరు కూడా సుబ్బులక్ష్మిను స్వీకరించడానికి ఎవరు ముందుకు రాలేదు తన సంపాదన మొత్తం బంధువులకే పంపినది చివరకు తను ఒక అనాధగా ఆసుపత్రిలో ఉన్న సుబ్బలక్ష్మి దయనీయ పరిస్థితిని చూసి చలించిపోయిన ఓర్సు నాగరాజు తనతో పాటు మహిళ కార్యకర్తలను ప్రతిరోజు తీసుకువెళ్లి సుబ్బలక్ష్మమ్మ కి భోజనం తినిపించి ఆమె కొన్ని నెలలుగా బెడ్ మీద ఉండడం చేత కాళ్లు చేతుల కదలిక లేక నరాలు బిగుసుకుపోయి ఉన్నందువలన మహిళా కార్యకర్తలు ఆమెకు ప్రతిరోజు ఆయిల్ మసాజ్ చేస్తూ ఆమెను పలకరిస్తూ సేవలు చేసినందువలన సుబ్బలక్ష్మి కాస్త మాట్లాడగలిగినారు. వైద్యుల సూచన మేరకు వైఎస్ఆర్సిపి బెహరిన్ ఎన్ఆర్ఐ వారు ఆమెకు ప్రతిరోజు ఫిజియోథెరపీ కూడా చేపించినారు. వైఎస్ఆర్సిపి గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్, కో కన్వీనర్ గోవింద నాగరాజు వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ సర్వసభ్య సమావేశానికి బెహరీన్ వెళ్ళినప్పుడు ఆసుపత్రికి వెళ్లి ఆమెను పరామర్శించి ఆసుపత్రి వర్గాల ద్వారా ఆమె ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. తర్వాత ఇలియాస్ గోవిందు నాగరాజు బెహరిన్ కన్వీనర్ నాగరాజు, సుబ్బలక్ష్మమ్మ విషయం మీద ప్రత్యేక శ్రద్ధ వహించి ఆమెను ఆంధ్రాలో ఆశ్రమంలో చేర్పించుటకు ప్రయత్నం చేసినారు. కానీ నడవలేని మతిస్థిమితం లేని సుబ్బలక్ష్మి చేర్చుకొనుటకు చాలా ఆశ్రమాలు ముందుకు రాలేదు చివరగా ఎద్దుల పెద్ద శేషమ్మ ఫౌండేషన్ చైర్మన్ ఎద్దుల నాగేంద్ర స్పందించి సుబ్బలక్ష్మిను ఎద్దుల పెద్ద శేషమ్మ అనాధ ఆశ్రమంలో చేర్చుకొని తన బాగోగులు, వైద్యం చేపించుటకు అంగీకరించినారు. దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు వైఎస్ఆర్సిపి గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్, కో కన్వీనర్ గోవింద నాగరాజు బెహరీన్ కన్వీనర్ నాగరాజు అధికారికంగా అన్ని పత్రాలు తయారు చేసినారు. త్వరలో సుబ్బలక్ష్మి ఆశ్రమంలో చేర్పించుటకు అన్ని ఏర్పాట్లు చేసినారు. ఈ విషయం తెలుసుకున్న కమిటీ సభ్యులు స్వక్షందంగా సహాయ సహకారాలు అందించి ప్రతి నెల ఆమెకు అయ్యే ఖర్చులు కమిటీ సభ్యులు నాగరాజు ద్వారా ఎద్దుల పెద్ద శేషమ్మ ఫౌండేషన్ కి అందిస్తామన్నారు.ఈ సందర్భంగా ఇలియాస్ గారు మాట్లాడుతూ బహరైన్ కన్వీనర్, కమిటీ సభ్యులకు అభినందించారు. భారత రాయబార అధికారులకు హోప్ వెల్ఫేర్ అసోసియేషన్ బహరైన్ సభ్యులకు కృతజ్ఞతాభివందనాలు తెలిపారు.

నోట్ : సుబ్బలక్షి ని ఓర్సు నాగరాజు 22-05-2026 శుక్రవారం బహరైన్ నుంచి స్వదేశానికి పిలుచుకొని వస్తున్నారు.

# తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న తుడా చైర్మన్ డా దివాకర్ రెడ్డి మరియు టీడీపీ నేత దేవినేని ఉమా మహేశ్వరరావు దంపతులు

తిరుపతి రూరల్ కదిలించే వార్త 23 మే తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారిని తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా డాలర్స్ దివాకర్ రెడ్డి దంపతులు, టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు తమ సతీమణితో కలిసి దర్శించుకున్నారుఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న వారికి ఆలయ అర్చకులు మరియు అధికారులు సాంప్రదాయబద్ధంగా ఘనస్వాగతం పలికారు.అనంతరం వారు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ సిబ్బంది మరియు కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.



# నష్టపోయిన ప్రతి రైతుకు పంటల బీమా చెల్లించాలి

### - స్థానిక నాయకులు చిత్తశుద్ధితో రైతాంగాన్ని ఆదుకునే ప్రయత్నం చేయాలి

### - లింగాల మండలంలో దెబ్బతిన్న అరటి పంటను పరిశీలించిన ఎంపీ అవినాష్ రెడ్డి





**పులివెందుల కదిలించే వార్త మే 23**

గురువారం రాత్రి వీచిన పెను గాలులకు తీవ్రంగా దెబ్బతిన్న అరటి పంట రైతాంగానికి పంటల బీమా చెల్లించి ఆదుకోవాలని, ఈ ప్రాంత స్థానిక నాయకులు కూడా రైతాంగ సమస్యలపై చిత్తశుద్ధితో పనిచేసే రైతాంగాన్ని ఆదుకునే ప్రయత్నం చేయాలని శనివారం దెబ్బతిన్న పొలాల పరిశీలనలో జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాత్రి గాలివాన బీభత్సానికి లింగాల మండలం మురారిచింతల గ్రామంలో క్షేత్రస్థాయిలో నష్టపోయిన పంట పొలాలను పరిశీలించి బాధిత రైతులతో మాట్లాడి పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు తక్షణ పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగాల మరియు వేముల మండల పరిధిలో గాలివాన బీభత్సానికి సుమారు 2000 ఎకరాలలో పంట నష్టపోయి ఎకరాకు ఆరు లక్షల చొప్పున రైతాంగం నష్టపోవడం జరిగిందని గడచిన కొద్ది కాలంగా రైతాంగం అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని నీటి సమస్య, గిట్టుబాటు ధర నేడు ప్రకృతి ప్రళయానికి రైతు కుదేలు కావడం జరిగిందని, ప్రభుత్వం తక్షణమే ముందుకు వచ్చి ఇన్పుట్ సబ్సిడీ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని గడచిన సంవత్సరం మార్చి మాసంలో ఇదే తరహా నష్టం వాటిల్లడం జరిగిందని, అరటిపంట వెదర్ బేస్డ్ క్రాప్ ఇన్సూరెన్స్ పథకం కింద నమోదు కావడం జరిగిందని ఈ పంటల నష్టపరిహారానికి గాలి వీచే తీవ్రతను బట్టి నష్టపరిహారాన్ని చెల్లించడం జరుగుతుందని దురదృష్టం కొద్దీ వెదర్ బేస్డ్ యూనిట్లు సరిగా పనిచేయడం లేదని ఇది రైతు తప్పిదం కాదని ప్రభుత్వ నిర్వహణలోపమని గత సంవత్సరంలో కూడా వెదర్ బేస్డ్ యూనిట్లు సరిగా పనిచేయునప్పటికీ ఇఫ్కో టోక్యో ఇన్సూరెన్స్ కంపెనీకి పంట నరిహా పంట నష్ట పరిహారం చెల్లించాలంటూ జిల్లా కలెక్టర్ ఆదేశించడం జరిగిందని నేడు కూడా వెదర్ బేస్డ్ యూనిట్లు పనిచేయని కారణంగా అదే తరహా నష్ట పరిహారాన్ని రైతాంగానికి చెల్లించాలని లేనిపక్షంలో రైతుల తరఫున పోరాడేందుకు వైఎస్ఆర్సిపి పార్టీ ముందుంటుందని అదేవిధంగా స్థానిక నాయకులు కూడా రైతాంగ సమస్యను దృష్టిలో ఉంచుకొని వారికి ఉపశమనం కలిగించే చర్యలను ప్రభుత్వం తీసుకునే విధంగా ప్రయత్నించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లింగాల మండల వైకాపా నాయకులు, రైతాంగం మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వమే లక్ష్యం...పోలీస్ సిబ్బందికి యోగా, ధ్యానంపై సాధన

### - జిల్లా ఎస్పీ ఆదేశాలతో స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో యోగా, ధ్యానం నిర్వహణ



**అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, మే 23 :**

జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్, ఐపీఎస్ ఆదేశాల మేరకు డిటిసిలో శిక్షణ పొందుతున్న రాజుూజ లకు మరియు DCRB, DTRB, SB, CCS, Mahila P.S, Cyber cell, ఐ.టి కోర్ టీం విభాగాల సిబ్బందికి ఈరోజు స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో యోగా మరియు ధ్యానంపై సాధన కార్యక్రమం నిర్వహించారు. హార్ట్ ఫుల్ నెస్ ట్రైనర్లు గాయత్రి, లక్ష్మి ఈ కార్యక్రమానికి విచ్చేసి, పోలీస్ సిబ్బందికి యోగాసనాలు, ప్రాణాయామం మరియు ధ్యానంపై ప్రత్యేక సాధన చేయించారు. నిరంతరం విధుల్లో ఉంటూ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొనే పోలీస్ సిబ్బందికి మానసిక ప్రశాంతతను చేకూర్చడం, వారి శారీరక దృఢత్వాన్ని పెంపొందించడం మరియు విధులను మరింత ఉత్సాహంగా నిర్వహించేలా చేయడమే ఈ యోగా మరియు ధ్యాన సాధన యొక్క ముఖ్య ఉద్దేశం. నిత్య జీవితంలో ధ్యానం మరియు యోగాలను ఒక భాగంగా చేసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవచ్చో డాక్టర్ గోపీనాథ్ ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ సి.ఐ వలీబాషా, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , ఆర్ ఎస్ ఐ వెంకటేశ్వర్లు, వివిధ విభాగాల పోలీసు సిబ్బంది పాల్గొని ధ్యానం మరియు యోగా సాధన చేశారు.

# నాగలూరులో ఫజీలా ఇంగ్లీష్ మీడియం స్కూల్‌ను ప్రారంభించిన మంత్రి సత్య కుమార్ యాదవ్

### - గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలి -- మంత్రి సత్యకుమార్ యాదవ్

### - మంచి విద్యతో పాటు విలువలు కూడా అవసరం -- మంత్రి సత్యకుమార్ యాదవ్

### - విద్య, క్రమశిక్షణ, విలువలతోనే మంచి భవిష్యత్తు -- మంత్రి సత్యకుమార్ యాదవ్





**ధర్మవరం, కదిలించే వార్త, మే 23:--**

ధర్మవరం రూరల్ మండలం నాగలూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఫజీలా ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. స్కూల్ యాజమాన్యం వారి ఆహ్వానం మేరకు రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్య కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్య అందించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రస్తుతం విద్యార్థులు ప్రపంచ స్థాయి పోటీలను ఎదుర్కొనే పరిస్థితుల్లో ఉన్నారని, అలాంటి సమయంలో ఇంగ్లీష్ మీడియం విద్య ద్వారా పిల్లలకు మెరుగైన భవిష్యత్తు నిర్మించవచ్చన్నారు. నాగలూరు ప్రాంతంలో ఆధునిక సౌకర్యాలతో ఈ పాఠశాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా, మంచి సంస్కారం, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలు కూడా నేర్పించే విధంగా విద్యాబోధన ఉండాలని మంత్రి సూచించారు. పాఠశాలలో పరిశుభ్రమైన వాతావరణం, భద్రత, నాణ్యమైన బోధన, క్రీడలు మరియు సృజనాత్మక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా పట్టణ విద్యార్థులకు ఏమాత్రం తీసిపోకుండా ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అలాగే ఫజీలా ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యానికి మంత్రి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అత్యుత్తమ విద్యను అందించాలని సూచించారు. ప్రతి విద్యార్థిలోని ప్రతిభను వెలికితీసేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, తల్లిదండ్రుల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా విద్యాసంస్థ ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# దేశ భద్రత, సులభతర వాణిజ్యంలో పరోక్ష పన్నులు, కస్టమ్స్ అధికారుల పాత్ర కీలకం

### - కేంద్ర మంత్రి పంకజ్ చౌదరి

### - వైభవంగా 76వ బ్యాచ్ ఐఆర్ఎస్ (C&IT) స్నాతకోత్సవ కార్యక్రమం






**పాలసముద్రం, కదిలించే వార్త, మే 23:**



దేశ భద్రత, సులభతర వాణిజ్యంలో పరోక్ష పన్నులు, కస్టమ్స్ అధికారుల పాత్ర కీలకమని కేంద్ర మంత్రి పంకజ్ చౌదరి పేర్కొన్నారు. శనివారం ఉదయం పాలసముద్రంలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఇండైరెక్ట్ టాక్సెస్ నార్కోటిక్స్ (నాసిన్) ఆధ్వర్యంలో జరిగిన 76వ బ్యాచ్ స్నాతకోత్సవ వేడుకలో భారత ప్రభుత్వ గౌరవనీయ కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ బ్యాచ్‌లో మొత్తం 79 మంది ఐఆర్ఎస్ (కస్టమ్స్ & ఇండైరెక్ట్ టాక్సెస్) అధికారులు విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ... దేశ భద్రతను కాపాడటంలో మరియు సులభతర వాణిజ్యాన్ని ప్రోత్సహించడంలో పరోక్ష పన్నులు, కస్టమ్స్ అధికారుల పాత్ర కీలకమైనదని, వారి సేవలు భారతదేశ ప్రగతి మార్గానికి దోహదపడతాయని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. జదీ×జ వేగంగా ఆధునిక సాంకేతిక సంస్థగా రూపాంతరం చెందుతోందని.. ఫేస్‌లెస్ అసెస్‌మెంట్, ఆటోమేషన్, డిజిటల్ కంప్లయన్స్ మరియు డేటా అనలిటిక్స్ వంటి సంస్కరణలు పాలనలో పారదర్శకతను, సమర్థతను పెంచుతున్నాయని తెలిపారు. సైబర్ ఆధారిత ఆర్థిక నేరాలు, అక్రమ రవాణా నెట్‌వర్క్‌లు మరియు స్మగ్లింగ్ వంటి క్లిష్టమైన సవాళ్లను ఎదుర్కొనేందుకు అధికారులు నిరంతరం అప్రమత్తంగా, వృత్తిపరమైన నైపుణ్యంతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ప్రజాసేవకు సత్యనిష్ఠే పునాది అని, అధికారుల విశ్వసనీయత వారి నిజాయితీ, నిష్పక్షపాత విధానాలపైనే ఆధారపడి ఉంటుందని గుర్తుచేశారు. అధికారులు తీసుకునే ప్రతి నిర్ణయం వ్యాపారులు, పౌరులపై ప్రభావం చూపుతుందని, కాబట్టి పరిపాలన కేవలం సమర్థవంతంగానే కాక సున్నితత్వంతో, మానవతా దృక్పథంతో సాగాలన్నారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా నిరంతరం కొత్త విషయాలను నేర్చుకుంటూ, తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ అప్పగించిన ప్రతి బాధ్యతలో ఉత్తమ ఫలితాలు సాధించాలని అధికారులకు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో నాసిన్ అధికారులు, పెనుకొండ ఆర్డీఓ ఆనంద్ కుమార్, తహసీల్దార్ మధు నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# రూ. 2 లక్షల నగదు, ఇద్దరు నిందితులు అరెస్ట్

### - క్రికెట్ బెట్టింగ్ ముఠా గుట్టురట్టు రట్టు చేసిన అనంతపురం ఒన్ టౌన్ పోలీసులు



అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, మే 23 :

జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీశ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో అక్రమ క్రికెట్ బెట్టింగ్ రాయుళ్లపై పోలీసులు నిఘా తీవ్రం చేశారు. ఈ నేపథ్యంలో అనంతపురం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జి. వెంకటేశ్వర్లు మరియు వారి సిబ్బంది శనివారం రాత్రి జరిపిన మెరుపు దాడిలో ఐపీఎల్/క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకున్నారు.

**ఘటన వివరాలు:**

ఈ రోజు (23-05-2026) రాత్రి సుమారు 07:30 గంటల సమయంలో, అనంతపురం టౌన్ పరిధిలోని శారద నగర్, జీమీఖ రోడ్ లో గల మిల్క్ డైరీ ముందర కొందరు వ్యక్తులు రహస్యంగా క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. వన్ టౌన్ సిఐ జి. వెంకటేశ్వర్లు గారి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది అక్కడకు చేరుకుని దాడి చేసి, బెట్టింగ్ ఆడుతున్న ఇద్దరు నిందితులను రెడ్ హ్యాండెడ్‌గా అరెస్ట్ చేశారు.

**అరెస్ట్ అయిన నిందితుల వివరాలు:**

నరవుల రామ మోహన్ (39), (చిన్మయి నగర్, రాప్తాడు మండలం; ప్రస్తుతం నివాసం: శారద నగర్ 2వ క్రాస్, అనంతపురం టౌన్)
షేక్ నూర్ మహమ్మద్ (36), (YSR కాలనీ, కురుగుంట గ్రామం, అనంతపురం రూరల్)
స్వాధీనం చేసుకున్న సొత్తు:
నగదు: రూ. 2,00,000/- (రెండు లక్షల రూపాయలు)
మొబైల్ ఫోన్లు: 2 సెల్ ఫోన్లు

పోలీసుల హెచ్చరిక:నిందితులపై వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో చట్టపరమైన కేసులు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు. అనంతపురంలో ఎవరైనా ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా క్రికెట్ బెట్టింగ్స్ నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, బెట్టింగుల వల్ల జీవితాలను నాశనం చేసుకోవద్దని ఈ సందర్భంగా ఒన్ టౌన్ సి.ఐ హెచ్చరించారు.

# 1 కేజీ గంజాయి, 2 గ్రాముల ఎండిఎంఏ డ్రగ్ , 20 గ్రాముల హైడ్రో గంజాయి, కారు స్వాధీనం... ముగ్గురు అరెస్ట్





అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, మే 23 :

అనంతపురం జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్, ఐపీఎస్ ఆదేశాల మేరకు... జిల్లాలో మత్తుపదార్థాల నిర్మూలనకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో గంజాయి మరియు ఇతర మత్తుపదార్థాల సరఫరాదారుల గురించి రాప్తాడు సి.ఐ జ. వెంకటేశులు కి అందిన నమ్మకమైన సమాచారం మేరకు పోలీసులు శనివారం దాడులు నిర్వహించారు.

**ఘటన వివరాలు:**

ఈ రోజు (23-05-2026) మధ్యాహ్నం సుమారు 1:20 గంటల సమయంలో రాప్తాడు సిఐ . వెంకటేశులు తమ సిబ్బందితో కలిసి రాప్తాడు జంక్షన్ సమీపంలో ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో అనుమానాస్పదంగా కనిపించిన ఒక కారును ఆపి తనిఖీ చేయగా, అందులో అక్రమంగా తరలిస్తున్న మత్తుపదార్థాలు లభ్యమయ్యాయి.

**అరెస్ట్ అయిన నిందితుల వివరాలు:**

అమీర్ భాష (గంగులకుంట గ్రామం, రాప్తాడు మండలం)
పెద్ద భాస్కర్ పవన్ (విద్యుత్ నగర్, అనంతపురం టౌన్)
బోనాసి శ్రీహరి (పల్లవి టవర్స్ సమీపం, అనంతపురం టౌన్)
స్వాధీనం చేసుకున్న సొత్తు:
గంజాయి: 1 కేజీ
ఎండీఎంఏ (వీణహీూ) డ్రగ్: 2 గ్రాములు
హైడ్రో గంజాయి: 20 గ్రాములు
వాహనం: ఒక కారు (నెంబర్: AP39 DE 9599)
పోలీసుల చర్య:

నిషేధిత మత్తుపదార్థాలను అక్రమంగా రవాణా చేస్తున్న సదరు ముగ్గురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకుని వారి నుండి గంజాయి, డ్రగ్స్ మరియు కారును స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై చట్టపరమైన కేసులు నమోదు చేసి, తదుపరి రిమాండ్ నిమిత్తం గౌరవ న్యాయస్థానం ముందు హాజరుపరచడం జరిగింది.

### మహిళలు, చిన్నారుల భద్రతపై అవగాహన కార్యక్రమం

### స్త్రీరక్ష పోర్టల్, శక్తి టీమ్ అత్యవసర సేవల వినియోగంపై అవగాహన





అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, మే 23 :

జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు... అనంతపురం రూరల్ డీఎస్పీ ు. శ్రీనివాసులు పర్యవేక్షణలో ...ఇటుకలపల్లిలో మహిళల భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

**ముఖ్య ఉద్దేశం :**

గ్రామీణ మహిళల్లో ధైర్యం, స్వీయరక్షణ భావన పెంపొందించడం మరియు చట్టాలపై అవగాహన కల్పించడం. అవగాహన కల్పించిన ముఖ్యాంశాలు :

**రక్షణ వ్యవస్థలు :**

'స్త్రీరక్ష పోర్టల్', 'శక్తి టీమ్' సేవలు మరియు పోలీస్ స్టేషన్లలో లభించే అత్యవసర సేవల వినియోగంపై అవగాహన కల్పించారు.

**నేరాలపై అప్రమత్తత :**

గృహహింస, మహిళలపై వేధింపులు, బాల్య వివాహాలు మరియు సైబర్ మోసాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

**సాంకేతిక భద్రత :**

అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలని... బ్యాంక్ వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ పంచుకోకూడదని సూచించారు. చట్టపరమైన హక్కులు : చట్టం, మహిళల ఆస్తి హక్కులపై కనీస అవగాహన కలిగి ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. మహిళలకు పోలీస్ శాఖ సూచనలు : సమస్యలు ఎదురైతే భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలి ప్రయాణాల్లో మరియు కొత్త ప్రదేశాల్లో అప్రమత్తంగా ఉండాలి వేధింపులు ఎదురైతే వెంటనే ఫిర్యాదు చేయాలి తమ హక్కులను తెలుసుకుని సురక్షిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలి అత్యవసర సహాయం కోసం : డయల్ 100 / 112 సంబంధిత స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించవచ్చు. ఈ కార్యక్రమంలో అనంతపురం మహిళా ఐపీఎస్ మహబూబ్ బాషా, ఇటుకలపల్లి సీఐ జీ. హేమంత్ కుమార్, ఇటుకలపల్లి ఎస్ఐ. విజయ్ కుమార్ , ఆత్మకూరు ఎస్ఐ గౌతమ్ , వెలుగు సంఘం యానిమేటర్లు, మహిళా పోలీసులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, గ్రామ ప్రజలు మరియు వివేకానంద కళాశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ పుట్టపర్తి లక్ష్యంగా ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం నిర్వహణ.....

....జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్





**పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, మే 23:** స్వచ్ఛ పుట్టపర్తి లక్ష్యంగా ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర" మార్గదర్శకాల ప్రకారం పుట్టపర్తి మున్సిపాలిటీలో నాలుగు వారాల పాటు నిర్వహించే 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమం శనివారం గణేష్ సర్కిల్ నుండి ఎయిర్‌పోర్ట్ రోడ్డు వరకు జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పుట్టపర్తిని పరిశుభ్రంగా ఉంచి 'స్వర్ణాంధ్ర' లక్ష్యాన్ని సాధించాలన్నారు. శాస్త్రీయ వ్యర్థాల నిర్వహణ, పారిశుధ్య మౌలిక వసతుల బలోపేతం మరియు ప్రజల భాగస్వామ్యం ద్వారానే ఇది సాధ్యమవుతుందని పిలుపునిచ్చారు. మే 23 నుండి జూన్ 19 వరకు నాలుగు వారాల పాటు ఈ ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ మున్సిపాలిటీ వ్యాప్తంగా కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీఓ, మున్సిపల్ ప్రత్యేక అధికారి సువర్ణ, మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాసులు, డీఈఓ క్రిస్టప్ప, మెప్మా స్వయం సహాయక సంఘాల మహిళలు, స్వచ్ఛంద సంస్థలు, సచివాలయ మరియు మున్సిపల్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోతుకుంట శివాలయం వద్ద నిర్వహించిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సత్యకుమార్ యాదవ్

- పార పట్టుకుని స్వయంగా శుభ్రత కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సత్యకుమార్ యాదవ్
- ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా స్వయంగా శుభ్రపరిచిన మంత్రి సత్యకుమార్ యాదవ్
- క్లీన్‌లీనెస్ ఈజ్ నెక్స్ట్ టు గాడ్‌లీనెస్ - మహాత్మా గాంధీ ఆశయాల దిశగా రాష్ట్ర ప్రభుత్వం --
- ప్రధాని మోదీ ప్రారంభించిన స్వచ్ఛ భారత్ దేశంలో గొప్ప మార్పుకు నాంది --
- స్వచ్ఛ ధర్మవరం నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి --
- ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ నిర్మాణం సాధ్యం --
- కాలువల్లో చెత్త వేయడం వల్లే వర్షాకాలంలో ఇబ్బందులు --
- మంత్రి సత్య కుమార్ యాదవ్










**ధర్మవరం, కదిలించే వార్త, మే 23:--** ధర్మవరం పట్టణంలోని పోతుకుంట శివాలయం వద్ద రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డితో కలిసి రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్య కుమార్ యాదవ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా మంత్రి స్వయంగా పార పట్టుకుని రోడ్డు పక్కన పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి, కార్యక్రమం నిర్వహించిన ప్రాంతాన్ని స్వయంగా శుభ్రపరిచారు. అనంతరం స్థానిక ప్రజలతో మరియు మున్సిపల్ కార్మికులతో కలిసి పరిశుభ్రత కార్యక్రమాల్లో పాల్గొని స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ... ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర -- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తృత స్థాయిలో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతోనే ఒక స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్, తద్వారా స్వర్ణ ఆంధ్రప్రదేశ్ నిర్మాణం సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే మరింత విస్తృత స్థాయిలో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలనే లక్ష్యంతో ఆపరేషన్ క్లీన్ స్వీప్ పేరుతో మే 22 నుండి జూన్ 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి వారంలో రెడ్ స్పాట్స్, ఎల్లో స్పాట్స్ గుర్తించి శుభ్రపరచడం, రెండో వారంలో డ్రైన్లు, కాలువలు, నాళాలను శుభ్రపరచడం, మూడో వారంలో నివాస ప్రాంతాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు, నాలుగో వారంలో వాణిజ్య ప్రాంతాల్లో ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని చెప్పారు. రాష్ట్రంలోని 123 అర్బన్ లోకల్ బాడీల్లో ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ నిర్మాణం దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. క్లీన్‌లీనెస్ ఈజ్ నెక్స్ట్ టు గాడ్‌లీనెస్(Cleanliness is next to Godliness) అని మహాత్మా గాంధీ చెప్పిన మాటలను గుర్తు చేస్తూ, పరిశుభ్రతకు మన జీవితంలో ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. పరిశుభ్రత అనేది కేవలం శుభ్రతకే సంబంధించిన అంశం కాదని, అది ఆరోగ్యానికి, ఆర్థికాభివృద్ధికి, సామాజిక బాధ్యతకు కూడా సంబంధించిన అంశమని తెలిపారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ 2014 అక్టోబర్ 2న ప్రారంభించిన స్వచ్ఛ భారత్ మిషన్ దేశంలో గొప్ప మార్పుకు నాంది పలికిందన్నారు. వేల కోట్ల రూపాయల నిధులతో దేశవ్యాప్తంగా పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా, ప్రజల భాగస్వామ్యంతో ఉద్యమంగా మార్చారని పేర్కొన్నారు. ముఖ్యంగా దేశవ్యాప్తంగా సుమారు 12 కోట్ల వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం ద్వారా మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడే ప్రయత్నం జరిగిందన్నారు. పరిశుభ్రత లేమి కారణంగా దేశ జీడీపీలో దాదాపు 6 శాతం నష్టం వాటిల్లుతోందని వరల్డ్ బ్యాంక్ నివేదికలు సూచిస్తున్నాయని, అందువల్ల పరిశుభ్రత ఒక ఆర్థిక సంస్కరణగా కూడా భావించాల్సిన అవసరం ఉందన్నారు. ఓపెన్ డెఫికేషన్ ఫ్రీ (ఒడిఎఫ్) గ్రామాలు, పట్టణాల నిర్మాణం ద్వారా ప్రతి ఏడాది లక్షలాది మంది ప్రాణాలు కాపాడబడుతున్నాయని, ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతోందని వివరించారు. ధర్మవరం పట్టణాన్ని స్వచ్ఛమైన, ఆదర్శవంతమైన పట్టణంగా తీర్చిదిద్దాలంటే ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని మంత్రి స్పష్టం చేశారు. మున్సిపల్ కార్మికులు ప్రతిరోజూ కష్టపడి పనిచేస్తున్నారని, ప్రజలు కూడా సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని కోరారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయడం, కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు పడేయడం వంటి చర్యల వల్ల డ్రైనేజీలు మూసుకుపోయి వర్షాల సమయంలో రోడ్లపై మురుగు నీరు చేరే పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పరిశుభ్రత కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, భవిష్యత్ తరాల ఆరోగ్యకరమైన జీవనానికి ఇవి ఎంతో అవసరమని తెలిపారు. అనంతరం జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం శుభపరిణామమని అన్నారు. ధర్మవరం మున్సిపాలిటీలో మంత్రి సత్య కుమార్ యాదవ్, ఆధ్వర్యంలో భారీ స్థాయిలో కార్యక్రమం ప్రారంభించడం అభినందనీయమన్నారు. పట్టణాలు, గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలంటే అధికారులతో పాటు మున్సిపల్ సిబ్బంది, ప్రజలు కూడా భాగస్వాములు కావాలని తెలిపారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ధర్మవరాన్ని ఆదర్శవంతమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ నాయకత్వంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఇన్చార్జి ఆర్డీవో బి సువర్ణ, ధర్మవరం మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, మున్సిపల్ ఈ.ఈ సాయికృష్ణ, డి.ఈ వీరేష్, ప్రకాష్, టిపిఆర్ఓ, శానిటరీ ఇన్స్పెక్టర్లు, స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు, మున్సిపల్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# నెల రోజుల యాక్షన్ ప్లాన్ తో నగరాన్ని పరిశుభ్రంగా మారుస్తాం

- : అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ వెల్లడి
- : ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్
- : పక్కా ప్రణాళికతో చెత్త సేకరణ, పరిశుభ్రతా చర్యలు
- : ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే, కలెక్టర్ విజ్ఞప్తి








అనంతపురం, కదిలించే వార్త, మే 23 :

– నెల రోజుల యాక్షన్ ప్లాన్ తో అనంతపురం నగరాన్ని పరిశుభ్రంగా మార్చబోతున్నామని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా నగరంలో శనివారం ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నగరంలోని సూర్య నగర్ రోడ్డు, ఐదవ సర్కిల్ మస్టర్ పాయింట్, గుత్తి రోడ్డు బస్ స్టాప్ వద్ద ఈ కార్యక్రమం ప్రారంభమైంది. బహిరంగ మూత్ర విసర్జన ప్రాంతాల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి, కలెక్టర్ ఆనంద్ స్వయంగా పరిశుభ్రతా చర్యలు చేపట్టారు. అనంతరం నగరంలో పరిశుభ్రతా చర్యలపై చేపట్టిన యాక్షన్ ప్లాన్ ను పరిశీలించారు.– ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. 30 రోజుల పాటు, 4 వారాల ప్రత్యేక ప్రణాళికతో రోడ్లు, డ్రైన్లు, మార్కెట్లను పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక యాక్షన్ ప్లాన్ చేపట్టారని.. ఇక నుంచి ఏ ప్రాంతంలో ఎన్ని గంటలకు, ఎవరు చెత్త తీసుకెళ్లేందుకు వస్తారన్న వివరాలు ప్రజలకు ముందే చెబుతామన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించి..ఆ సమయంలోనే చెత్త అందించేలా ప్రణాళిక చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, సచివాలయ సిబ్బందితో పాటు స్థానిక నాయకులు కూడా పాల్గొంటారన్నారు. ఎవరు ఎక్కడ ఏం చేస్తున్నారన్నది సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ ఉంటుందన్నారు. గత ప్రభుత్వంలో ఎప్పుడూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టలేదని విమర్శించారు. ఏ రోజు కూడా నగరంలో పరిశుభ్రతా చర్యలు చేపట్టలేదన్నారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ ప్రత్యేక అధికారిగా వచ్చిన మూడు నెలల్లో నగరంలో చాలా మార్పు కనిపిస్తోందన్నారు. రానున్న నెల రోజుల యాక్షన్ ప్లాన్ తో నగరంలో మరింత మార్పు చూస్తారని ఎమ్మెల్యే అన్నారు.– ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత మూడు నెలలుగా నగర పరిశుభ్రత విషయంలో కొంత వరకు మార్పు వచ్చిందని.. అయితే పూర్తి స్థాయిలో నగరాన్ని శుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక ప్రణాళిక చేసినట్టు చెప్పారు. జిల్లాలో అన్ని మున్సిపాల్టీల్లో దీనిని అమలు చేయబోతున్నామన్నారు. ప్రతి కాలనీకి ఏ సమయానికి చెత్త సేకరణ జరుగుతుందన్నది ముందే చెబుతామన్నారు. చెత్త సేకరణకు వచ్చే సిబ్బంది పేరు, సచివాలయ సెక్రటరీ, శానిటరీ ఇన్స్పెక్టర్ వివరాలు కూడా ఉండే విధంగా బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు. జీఐఎస్ మ్యాప్ లు ఏర్పాటు చేయడంతో పాటు కంట్రోల్ రూం కూడా పని చేస్తుందన్నారు. చెత్త తరలించే వాహనం వచ్చిన సమయంలోనే వారికి చెత్త ఇచ్చేలా ప్రజలు సహకరించాలన్నారు. ఎవరైనా చెత్త సేకరణకు రాకపోతే.. సెక్రటరీ లేదా శానిటరీ ఇన్స్పెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలన్నారు. వారు కూడా స్పందించకపోతే కంట్రోల్ రూంకి ఫిర్యాదు చేయాలన్నారు. ఏదైనా ప్రజలు సహకరిస్తేనే నగరంలో పరిశుభ్రత సాధ్యమవుతుందన్నారు. ఓ వైపు పరిశుభ్రతా చర్యలు చేపట్టడంతో పాటు ప్లాస్టిక్ నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.– ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జస్వంత్ కుమార్, స్వచ్ఛంద్ర కార్పొరేషన్ డైరెక్టర్ భవాని రవికుమార్ తో పాటు ఆశాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

# అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయం నందు 42వ ప్రజా దర్బార్ కార్యక్రమం

- ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్





అనంతపురం, కదిలించే వార్త, మే 23 :

ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ప్రాధాన్యతల వారీగా పరిష్కారమయ్యేల చర్యలు తీసుకుంటామని అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయం నందు 42వ ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలనుంచి అర్జీలను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు పంపి పరిష్కరించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.

# వర్చువల్ విధానంలో మహానాడుని విజయవంతం చేద్దాం

**పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపు**

**మహానాడుపై పార్టీ నాయకులతో సమావేశం**





**అనంతపురం, కదిలించే వార్త, మే 23** : తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడును పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. పొదుపు చర్యల్లో భాగంగా తొలిసారిగా వర్చువల్ విధానంలో మహానాడు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. మహానాడుకు సంబంధించి అనంతపురంలోని అర్బన్ టిడిపి కార్యాలయంలో పార్టీ నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం నియోజకవర్గ క్లస్టర్ ఇన్చార్జిలు, కో క్లస్టర్ ఇన్చార్జిలు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ పార్టీలో పొదుపు చర్యలను అమలు చేయాలనే ఉద్దేశంతో.. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో మహానాడు నిర్వహించాలన్న నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ పసుపు పండుగను సరికొత్త సాంకేతికతతో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ నెల 27, 28 తేదీలలో రెండు రోజుల పాటు ఈ డిజిటల్ మహానాడు వేడుకలు జరుగుతున్నాయని, పార్టీ కేంద్ర కార్యాలయం 'ఎన్టీఆర్ భవన్' లో కార్యక్రమం ఉంటుందన్నారు. ఎన్టీఆర్ భవన్ నుంచే ప్రత్యేక స్టేజీని ఏర్పాటు చేసి మహానాడు ఆన్‌లైన్ కార్యక్రమాలను పార్టీ తీర్మానాలను రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో క్లస్టర్ల వారీగా ప్రత్యక్ష ప్రసారం చేస్తారన్నారు. ఈ వేడుకల్లో కేడర్, క్షేత్రస్థాయి నాయకులు పాల్గొనే విధంగా అధిష్టానం ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, ప్రతి క్లస్టర్ పరిధిలో ఉన్నవారంతా ఈ వేడుకల్లో పాల్గొనేలా నాయకులు చొరవ తీసుకోవాలన్నారు. దీనిపై ముందే అవగాహన కల్పించాలన్నారు. ప్రతి కార్యకర్త, నాయకుడు ఈ డిజిటల్ మహానాడులో భాగస్వాములై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710